ప్రజాశక్తి

ఆదివారం 7 మే 2023 8 పేజీలు

ప్రకాశం

బాపట్ల

బాపట్లకు పదో స్థానం

- 'పది' ఫలితాల్లో 75.61 శాతం ఉత్తీర్ణత నమోదు
- ప్రైవేటుకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల ఫలితాలు

ప్రజాశక్తి-బాపట్ల

పదోతరగతి ఫలితాల్లో బాపట్ల జిల్లా రాష్ట్రంలో పదో స్థానానికి పరిమితమైంది. 75.61 శాతం మాత్రమే ఉత్తీర్ణత సాధించగలిగింది. ఈ ఏడాది పదో తరగతి పరీక్షలకు 8,473 మంది బాలురు, 8,148 మంది బాలికలు, మొత్తంగా 16,621 మంది పరీక్షలకు హాజరయ్యారు. వారిలో 6,116 మంది బాలురు, 6,401 మంది బాలికలు కాగా మొత్తంగా 12,517 మంది జిల్లాలో పదోతరగతి పరీక్షల్లో ఉత్తీర్ణులయ్యారు. బాలుర ఉతీర్ణతా శాతం 72.18 శాతం కాగా, బాలికలు 78.56 శాతంగా నమోదైంది. మొత్తంగా 75.61 శాతం బాపట్ల జిల్లా సాధించగలిగింది. ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించడం గమనార్హం.

597 మార్కులు సాధించిన జాహ్నవి

జిల్లాలో పదోతరగతి పరీక్షా ఫలితాలలో బాపట్ల శ్రీ చైతన్య స్కూల్‌లో విద్యార్థి యం.జాహ్నవి అత్యధికంగా 597 మార్కులు సాధించారు. ప్రభుత్వ పాఠశాలలకు సంబంధించి.. రేపల్లె మండలం, పెటేరు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి జక్క యశ్వంత్ అత్యధికంగా 591 మార్కులను తెచ్చుకున్నారు. 588 మార్కులను నగరం మండలం, ఉల్లిపాలెం, కొలగానివారిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు దక్కించుకున్నాయి.

ఫలితాలతో నిరాశ

పది ఫలితాలు బాపట్ల జిల్లా విద్యార్థులు, తల్లిదండ్రులను తీవ్రంగా నిరాశపరిచాయి. పరీక్ష పేపర్ల మూల్యాంకన విధుల్లో పాల్గొన్న ఉపాధ్యాయులకు పరీక్ష పేపర్లను క్షుణ్ణంగా పరిశీలించేందుకు అవసరమైన సమయాన్ని కేటాయించకపోవడంతో ప్రతిభ గల విద్యార్థులకు తీరని అన్యాయం జరిగిందని విద్యార్థుల తల్లిదండ్రులు నిరాశ వ్యక్తం చేస్తున్నారు.

పడిపోయిన 'పది' ఫలితాలు

- 12వ స్థానానికి 'ప్రకాశం'
- ఉమ్మడి ప్రకాశంలో గత ఏడాది రాష్ట్రంలో మొదటిస్థానం
- జిల్లా ఉత్తీర్ణత శాతం 73.74..
- బాలుర కంటే పెరిగిన బాలికల ఉత్తీర్ణత శాతం

ప్రకాశం జిల్లాలో అత్యధికంగా 597 మార్కులు సాధించిన దరిశి కిజిజి పాఠశాల విద్యార్థి ఓరుగంటి అజయ్ జస్వంత్‌కుమార్‌ను అభినందిస్తున్న డిఇఒ రమేష్

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

గత నెల జరిగిన పదోతరగతి పరీక్షా ఫలితాలను రాష్ట్ర ప్రభుత్వం శనివారం ప్రకటించింది. ఫలితాలలో ప్రకాశం జిల్లా రాష్ట్రంలో 12వ స్థానం సాధించింది. ఉమ్మడి ప్రకాశం జిల్లాలో గత ఏడాది రాష్ట్రంలో ప్రథమ స్థానం దక్కింది. విభజన తర్వాత ప్రకాశంలో ఈ ఏడాది 12వ స్థానంతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. జిల్లా మొత్తం ఉత్తీర్ణత శాతం 73.74గా నమోదైంది. బాలురకంటే బాలికలు 3.32 శాతం మంది అధికంగా ఉత్తీర్ణత సాధించారు. బాలుర ఉత్తీర్ణత శాతం 72.12 కాగా బాలికల ఉత్తీర్ణత శాతం 75.44గా నమోదైంది. జిల్లా నుంచి ఈ ఏడాది పదో తరగతి పరీక్షలకు 28718 మంది విద్యార్థులు హాజరయ్యారు. వారిలో బాలురు 14,729 మంది, బాలికలు 13,989 మంది ఉన్నారు. మొత్తం 21,177 మంది ఉత్తీర్ణులయ్యారు. వారిలో బాలురు 10,623 మంది, బాలికలు 10,554 మంది ఉండగా.. ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులైన వారు 16,305 మంది. ద్వితీయ శ్రేణిలో ఉత్తీర్ణులైన వారు 3,544 మంది. తృతీయ శ్రేణిలో ఉత్తీర్ణులైన వారు 1,328 మంది ఉన్నారు. దర్శికి చెందిన జశ్వంత్ అనే విద్యార్థికి జిల్లాలోనే అత్యధికంగా 597 మార్కులు వచ్చాయి. జిల్లా వ్యాప్తంగా పలు ప్రభుత్వ పాఠశాలల్లో కూడా విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించారు. ఫెయిల్ అయిన విద్యార్థులకు అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరి పరీక్షలు వచ్చే నెల రెండో తేదీ నుంచి పదో తేదీ వరకు నిర్వహించనున్నారు. అందుకు సంబంధించిన వివరణ్మాతక టైం టేబుల్‌ను త్వరలో ప్రకటించనున్నట్లు ప్రభుత్వం తెలిపింది.

100 శాతం ఉత్తీర్ణత సాధించిన పాఠశాలలు

జిల్లాలో వంద శాతం ఉత్తీర్ణత ▶ 2లో

బోల్తా పడిన బస్సు

ప్రైవేటు ట్రావెల్స్ బస్సు బోల్తా

3లో ▲

10న జడ్పీ స్థాయి సంఘాల సమావేశం

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

జిల్లా ప్రజాపరిషత్ స్థాయి సంఘాల సమావేశం ఈ నెల పదో తేదీన పాత జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జరుగుతోందని జడ్పీ సిఇఒ బి.జాలిరెడ్డి శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 10.30 గంటల నుంచి 11.30 గంటల వరకు గ్రామీణాభివృద్ధి స్థాయి కమిటీ, ప్రణాళికా మరియు ఆర్థిక విషయాల స్థాయి కమిటీ, పనుల స్థాయి కమిటీ, ఉదయం 11.30 గంటల నుంచి 12 గంటల వరకు వ్యవసాయ స్థాయి కమిటీ, 12 గంటల నుంచి 12.30 గంటల వరకు విద, వైద్య సేవల స్థాయి కమిటీ, 12.30 గంటల నుంచి ఒంటి గంట వరకు మహిళా మరియు శిశు సంక్షేమము స్థాయి కమిటీ, మధ్యాహ్నం ఒంటి గంట నుంచి 1.30 గంటల వరకు సాంఘిక సంక్షేమ స్థాయి కమిటీ సమావేశాలు జరుగుతాయని పేర్కొన్నారు.

రైతులకు పారదర్శకంగా

నష్టపరిహారం అందేలా చూస్తాం..

- పూర్తిస్థాయి నివేదిక ఆధారంగా ప్రభుత్వం ఆదుకుంటుంది..
- పంట నష్ట పరిశీలన జిల్లా ప్రత్యేకాధికారి ఎంటి.కృష్ణబాబు

వర్షానికి దెబ్బతిన్న పంటను పరిశీలిస్తున్న ఎంటి.కృష్ణబాబు

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్, దర్శి

అకాల వర్షాల వల్ల పంట నష్టపోయిన ప్రతి ఒక్క రైతుకీ పారదర్శకంగా నష్టపరిహారం అందేలా చూస్తామని వైద్య ఆరోగ్యశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ, పంట నష్ట పరిశీలన ప్రకాశం జిల్లా ప్రత్యేకాధికారి ఎంటి.కృష్ణబాబు భరోసా ఇచ్చారు. ఇటీవల కురిసిన అకాల వర్షాల వల్ల వివిధ జిల్లాలలో పంటలు దెబ్బతినడంతో వాటిని పరిశీలించేందుకు సీనియర్ ఐఏఎస్ అధికారులను స్పెషల్ ఆఫీసర్లుగా రాష్ట్ర ప్రభుత్వం ఆయా జిల్లాలకు కేటాయించింది. ఈ నేపథ్యంలో ప్రకాశం జిల్లాకు ప్రత్యేక అధికారిగా ఉన్న కృష్ణబాబు శనివారం జిల్లాకు వచ్చారు. కలెక్టర్ ఎఎస్. దినేష్‌కుమార్‌తో కలిసి తాళ్లూరు మండలం నాగంబొట్లపాలెంలో దెబ్బతిన్న పంటలను ఆయన ఈ సందర్భంగా పరిశీలించారు. అనంతరం స్థానిక ఆర్‌బికెలో రైతులతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించి.. వారికి జరిగిన నష్టం గురించి ఆరా తీశారు. గ్రామంలో బత్తాయి, జామ, అరటి, గుమ్మడి, పత్తి, నువ్వులను సాగు చేస్తున్నట్లు రైతులు తెలిపారు. ఈ సందర్భంగా కృష్ణబాబు మాట్లాడుతూ జిల్లాలో పంట నష్టంపై ఇప్పటికే ప్రాథమిక నివేదికను అధికారులు రూపొందించారని చెప్పారు. ప్రభుత్వం నుంచి మార్గదర్శకాలు వచ్చాక వాటి ఆధారంగా పూర్తిస్థాయి నివేదికను అధికారులు సిద్ధం చేస్తారని తెలిపారు. ఈ నివేదిక ఆధారంగా రైతులను ప్రభుత్వం ఆదుకుంటుందని, ఎవరూ అధైర్య పడొద్దని భరోసా ఇచ్చారు. రైతులు ఎవరూ ఇబ్బంది పడకుండా పంట నష్టాన్ని సాధ్యమైనంత వరకు తగ్గించడమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన చెప్పారు. అనంతరం తూర్పు గంగవరంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కృష్ణబాబు తనిఖీ చేశారు. ఆయన వెంట జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాసరావు, ఆత్మ పీడీ అన్నపూర్ణ, మార్క్‌ఫెడ్ డిఎం హరికృష్ణ, ▶ 2లో

'పది' ఫలితాల్లో విద్యార్థుల ప్రతిభ

పడిపోయిన 'పది' ఫలితాలు

(మొదటిపేజీ తరువాయి)

సాధించిన పాఠశాలలను పరిశీలిస్తే.. అమ్మన బ్రోలు (బాలికలు), సంతనూతలపాడు (బాలురు), ప్రభుత్వ రెషిడెన్షియల్ పాఠశాలలు, కొండపి(బాలికలు), టంగుటూరు (బిసి బాలికలు) సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాలు, మోటుమాల కెజిబివి పాఠశాల, పొన్నలూరు ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాల, చిన ముప్పళ్లపాడు, నేరేడుమల్లి, పెద గొల్లపల్లి జిల్లాపరిషత్ హైస్కూల్స్ ఉండగా.. 26 ప్రయివేటు పాఠశాలల్లో వంద శాతం ఉత్తీర్ణత నమోదైంది.

మూడు పాఠశాలల్లో 'జీరో'

జిల్లాలో మూడు పాఠశాలల్లో 'జీరో' శాతం ఉత్తీర్ణత నమోదైంది. యర్రగొండపాలెం మండలం చింతల ఆశ్రమ పాఠశాలలో 20 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా ఒక్కరు కూడా ఉత్తీర్ణత సాధించలేదు. ఒంగోలులోని యుసిఎల్ ఎయిడెడ్ స్కూల్‌లో ఐదుగురు పరీక్ష రాయగా అందరూ తప్పారు. మార్కాపురంలోని మోడల్ హైస్కూల్ ప్రయివేటు పాఠశాలలో ఏడుగురు పరీక్ష రాయగా అందరూ ఫెయిలయ్యారు.

నష్టపరిహారం అందేలా చూస్తాం..

(మొదటిపేజీ తరువాయి)

డిపిఒ నారాయణరెడ్డి, మార్కెటింగ్ ఏడీ ఉపేంద్ర, పౌర సరఫరాల సంస్థ డిఎం గ్లోరియా, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి గోపిచంద్, ఆర్‌డిఒ విశ్వేశ్వరరావు, ఎంపిడిఒ శ్రీనివాసరావు, తహశీల్దార్ మోహన్‌రావు, పలువురు స్థానిక అధికారులు ఉన్నారు.

ఒంగోలులో..

ముందుగా ఒంగోలు మంగమూరు రోడ్డులో ఉన్న పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కృష్ణబాబు తనిఖీ చేశారు. అక్కడ అందుతున్న వైద్య సేవలపై ఆయన ఆరాతీశారు. ఆయన వెంట కలెక్టర్ ఎఎస్ దినేష్‌కుమార్, జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి రాజ్యలక్ష్మి, వైద్య అధికారులు ఉన్నారు.

విశ్వాసం కలిగేలా 'జగనన్నకు చెబుదాం'

సమస్యల పరిష్కారంపై ప్రజలలో మరింత విశ్వాసం కలిగేలా 'జగనన్నకు చెబుదాం' కార్యక్రమాన్ని నిర్వహించాలని వైద్యఆరోగ్యశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎంటి.కృష్ణబాబు స్పష్టం చేశారు. అకాల వర్షాల వల్ల జరిగిన పంట నష్టాన్ని పరిశీలించేందుకు స్పెషలాఫీసర్‌గా శనివారం జిల్లాకు వచ్చిన ఆయన జగనన్నకు చెబుదాం కార్యక్రమంతోపాటు వివిధ అభివృద్ధి కార్యక్రమాలు జిల్లాలో అమలవుతున్న తీరుపై కలెక్టర్ ఎఎస్ దినేష్‌కుమార్, జాయింట్ కలెక్టర్ కె శ్రీనివాసులుతో కలిసి ప్రకాశం భవనంలో సంబంధిత అధికారులతో ఆయన ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పాఠశాలలు పున: ప్రారంభం అయ్యేనాటికి అవసరమైన మరమ్మత్తు పనులు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సమావేశంలో డిఆర్‌ఓ ఆర్ శ్రీలత, సిపిఓ వెంకటేశ్వర్లు, డిపిఒ నారాయణరెడ్డి, డిఎంఅండ్‌హెచ్‌ఓ రాజ్యలక్ష్మి, డిఈఓ పి రమేష్, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్‌ఈ మర్ధన్‌అలీ, పంచాయతీరాజ్ ఎస్‌ఈ కొండయ్య, హౌసింగ్ పీడి పేరయ్య, జడ్పీ సీఈఓ జాలిరెడ్డి, జిల్లా బిసి సంక్షేమ శాఖ అధికారి అంజల, జిల్లా గిరిజన సంక్షేమశాఖ అధికారి జగన్నాధరావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాసరావు, స్పందన విభాగం సూపరింటెండెంట్ నాగజ్యోతి, సర్వేశాఖ సహాయ సంచాలకులు గౌస్‌బాషా, జిజిహెచ్ సూపరింటెండెంట్ భగవాన్‌నాయక్, ఆర్‌ఎంఓ డాక్టర్ చైతన్య వర్మ పాల్గొన్నారు.

పశు విజ్ఞాన బడి

జరుగుమల్లి : సీజనల్ వ్యాధుల పట్ల పశువులు, జీవాల పోషకులు అప్రమత్తంగా ఉండాలని పశుసంవర్ధక శాఖ జేడీ కె.బేబీరాణి తెలిపారు. మండల పరిధిలోని చిరికూరపాడు రైతు భరోసా కేంద్రంలో పశు విజ్ఞాన బడి కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా జేడీ మాట్లాడుతూ పశువులు, జీవాలకు సీజనల్ వ్యాధులు సోకకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. అనంతరం పశువులకు మినరల్ వాటర్, సంజీవిని టానిక్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పశువైద్యాధికారి డాక్టర్ ఎం.అరుణ, సిబ్బంది శ్రీనివాసులు రైతులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి- నాగులుప్పలపాడు

పొట్ల శ్రీలత

నాగులుప్పలపాడు మండలం అమ్మనబ్రోలు గ్రామంలో నున్న ప్రభుత్వ బాలికల గురుకుల పాఠశాల విద్యార్థులు పదో తరగతి పరీక్షల్లో నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపల్ శైలజా ప్రియదర్శిని తెలిపారు. పరీక్షలకు మొత్తం 75 మంది విద్యార్థులకు హాజరు కాగా అందరూ ఉత్తీర్ణులైనట్లు ఆమె తెలిపారు. తెలుగు సబ్జెక్టులో నలుగురు బాలికలకు నూటికి నూరు మార్కులు, గణితంలో ముగ్గురికి నూటికి నూరు మార్కులు, సైన్స్ లో ఓ విద్యార్థినికి నూటికి నూరు మార్కులు సాధించినట్లు ఆమె తెలిపారు. పొట్ల శ్రీలత అనే విద్యార్థిని 585 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలిచినట్లు ఆమె తెలిపారు. ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు అభినందించారు.

ఆక్స్‌ఫర్డ్ విద్యార్థుల ప్రతిభ ...

రావి జగదీశ్వరి

విష్ణుప్రియ

పదో తరగతి పరీకా ఫలితాల్లో తమ విద్యార్థులు రాష్ట్రస్థాయిలో మూడో స్థానం, జిల్లా స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచినట్లు ఆక్స్‌ఫర్డ్ పాఠశాల ప్రిన్సిపల్ లక్ష్మి భవాని, డైరెక్టరు సత్య తెలిపారు మొత్తం 77మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా అందరూ ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. 74మంది ప్రథమ,ఇద్దరు ద్వితీయ, ఒకరు తతీయ స్థానంలో ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. రావి జగదీశ్వరి 595 మార్కులు, కొండ్రగుంట విష్ణుపియ 587, కూనం శరణ్య 586 మార్కులు సాధించిన తతీయ స్థానంలో నిలచిందన్నారు. చింటూరి దేవర్షిణి, కూనం చంద్రశేఖరరెడ్డి 583 మార్కులు సాధించినట్లు తెలిపారు. ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులు కళాశాల ప్రిన్సిపల్ లక్ష్మిభవాని, డైరెకర్ సత్య, ఉపాధ్యాయులు అభినందించారు.

సాయివిద్యానికేతన్‌లో నూరుశాతం ఉత్తీర్ణత

పబ్బిశెట్టి లాస్య

గండు త్రివేణి

పదవ తరగతి పరీక్షా పలితాల్లో తమ విద్యార్థులు నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధిం చినట్లు అమ్మనబ్రోలు లోని సాయి విద్యానికేతన్ ప్రిన్సిపల్ ఆళ్ళ సాంబశివరావు తెలిపారు. పరీక్షలకు మొత్తం 33 మంది హాజరు కాగా అందరూ ఉత్తీర్ణత సాధించినట్ల ఆమె తెలిపారు. పబ్బిశెట్టి లాస్య 576. గండు త్రివేణి 563 మార్కులు సాధించినట్లు తెలిపారు. ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రిన్సి పల్ సాంబశివరావు, ఉపాధ్యాయులు అభినందించారు.

సర్వసతీ విద్యార్థుల ప్రతిభ

మొహసీనా

శ్రీనివాస్

పదోతరగతి పరీక్షల్లో సాధారణ విద్యార్థులతో తాము అసాధారణ ఫలితాలు సాధించి నట్లు నాగులు ప్పల పాడు మండలం ఉప్పు గుండూరు సరస్వతీ హైస్కూల్ ప్రిన్సిపిల్ నార్నే నాగభూషణం తెలిపారు. పరీక్షలకు మొత్తం 50 మంది విద్యార్థులు హాజరు కాగా 47మంది ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. షేక్ మొహసీనా 583 మార్కులు, డి. సాయి చందన, ఎఎల్. శ్రీనివాస్ 582 మార్కులు , ఎన్.ఇందు,కె.హేమలత 571 మార్కులు సాధించినట్లు తెలిపారు. ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపల్ నార్నే నాగభూషణం, ఉపాధ్యాయులు అభినందించారు.

ఆర్‌వివి హైస్కూల్ విద్యార్థుల హవా

పదో తరగతి పరీక్ష ఫలితాల్లో తమ విద్యార్థులు ఉత్తమ మార్కులు సాధించినట్లు ఉప్పుగుండూరు ఆర్‌వివి హైస్కూల్ డైరెక్టరు డాక్టర్ జి.సుబ్బారావు తెలిపారు. పరీక్షలకు మొత్తం 33 మంది హాజరు కాగా 32 మంది ఉత్తీర్ణత సాధించినట్లు ఆయన తెలిపారు. దొడ్డక అర్చన 566 మార్కులు, గోగినేని పావని, కందుల సోప్య 554 మార్కులు సాధించినట్లు తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను హైస్కూల్ డైరెక్టర్ సుబ్బారావు, ఉపాధ్యాయులు అభినందించారు.

దొడ్డక అర్చన

గోగినేని పావని

హనుమంతరావు హైస్కూల్ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి- సంతనూతలపాడు రూరల్

కీర్తిశ్రీ

ధనలక్ష్మి

10వ తరగతి పరీక్షా ఫలితాలలో గంగవరం హనుమంతరావు హై స్కూల్ విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించారు. నల్లూరి కీర్తిశ్రీ పాఠశాలలో 571, మంగపాటి ధనలక్ష్మి 570, మద్దిరాల హన్సిక 566 మార్కులు సాధించారు. ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ బొడ్డు హనుమంతరావు, ఉపాధ్యాయులు అభినందించారు.

బివి సుబ్బయ్య హైస్కూల్ విద్యార్థుల జయకేతనం

సంతోష్ రెడ్డి

నాగాంజనేయులు

10వ తరగతి పరీక్ష ఫలితాల్లో మండల పరిధిలోని పేర్నమిట్ట బివి. సుబ్బయ్య హైస్కూల్ విద్యార్థులు ఉత్తమ ఫలితాలను సాధించారు. దేశిరెడ్డి సంతోష్ రెడ్డి 581 మార్కులు, కాకర్ల నాగాంజనేయులు 568, కొత్తపల్లి గౌతమి 567 మార్కులు సాధించారు. తమ విద్యార్థులు 96.34 ఉత్తీర్ణత సాధించినట్లు పాఠశాల కరస్పాండెంట్ బొడ్డు కోటిలింగం తెలిపారు. ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను కరస్పాండెంట్ బొడ్డు కోటిలింగం, ప్రధానోపాధ్యాయుడు వేణుగోపాల్ రెడ్డి అభినందించారు.

వరుణతేజను అభినందిస్తున్న కళాశాల యాజమాన్యం

మద్దిపాడు విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి- మద్దిపాడు

లక్ష్మి రుషికా

పదో తరగతి పరీక్ష ఫలితాల్లో మండల పరిధిలోని ఇనమన మెళ్లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని లక్ష్మి రుషికా 573 మార్కులు సాధించింది. మద్దిపాడులోని నారాయణ స్కూల్‌కు చెందిన వరుణతేజ 573, భాను నేహా 570 మార్కులు సాధించారు. ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు ఆయా పాఠశాల ప్రధానోపా ధ్యాయులు, ఉపాధ్యాయులు అభినందించారు.

కురిచేడులో 78.6 శాతం ఉత్తీర్ణత

ప్రజాశక్తి- కురిచేడు

అజయ్

అఫ్జల్

పదో తరగతి పరీక్షా ఫలితాల్లో కురిచేడు మండలంలో 78.6 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణుల య్యారు.మండలంలో మొత్తం 15 పాఠశాలలకు చెందిన 547 మంది విద్యార్థులు 10వ తరగతి పరీక్షలకు హాజరయ్యారు. అందులో 414 మంది ఉత్తీర్ణులయ్యారు. 104 మంది ఫెయిలయ్యారు. స్థానిక కెజిబివిలో 42 మంది పరీక్ష రాయగా 27 మంది మాత్రమే పాసయ్యారు. వైఆర్. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 100 మంది పరీక్షలు రాయగా 67 మంది ఉత్తీర్ణులయ్యారు. కురిచేడులోని సెయింట్ జోసెఫ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో చదువుతున్న పడమర గంగవరం గ్రామానికి చెందిన పరిమిశెట్టి అజయ్ 584 మార్కులతో మండలంలో మొదటి స్థానంలో నిలిచాడు. కురిచేడుకు చెందిన సయ్యద్ అఫ్జల్ 582 మార్కులతో ద్వితీయ స్థానంలో నిలిచాడు.

కొండపి విద్యార్థుల హవా

ప్రజాశక్తి-కొండపి

పదో తరగతి పరీక్షల్లో మండల పరిధిలోని అనకర్లపూడి శాంతినికేతన్ హైస్కూల్ విద్యార్థిని గుంటుపల్లి మేఘన (594) మార్కులు సాదించింది. కె.ఉప్పల పాడు పాపారావు హైస్కూల్ విద్యార్థిని వి.సృజన(592), పెట్లూరు సహజానంద హైస్కూల్ విద్యార్థి నాని ఈశ్వర్(591) మార్కులు సాధించారు. మండలంలో మొత్తం 586 మందికి 504 ఉత్తీర్ణత సాధించారు. మండలంలో మొత్తం 86.01 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఇఒ కె.సురేఖ తెలిపారు.

శాంతినికేతన్ హైస్కూల్

పదో తరగతి పరీక్ష ఫలితాల్లో శాంతినికేతన్ హైస్కూల్ విద్యార్థులు నూరు శాతం ఉత్తీర్ణత సాధించారు. మొత్తం 39 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా అందరూ ఉత్తీర్ణుల య్యారు. గుంటుపల్లి మేఘన 594 మార్కులు సాధిచింది. ఉత్తమ మార్కులు సాధించిన మేఘనను పాఠశాల డైరెక్టర్ మలసాని హరినాథ్ అభినందించారు.

మేఘనతో డైరెక్టర్ హరినాథ్

పాపారావు హైస్కూల్‌లో..

సృజన

మండల పరిధిలోని కె.ఉప్పలపాడు పాపారావు హైస్కూల్‌లో 108 మంది విద్యార్థులు పరీక్షలు రాశారు. అందులో 107 మంది ఉత్తీర్ణత సాధించారు. వి.సృజన 592 మార్కులు సాధించింది. మరో 73 మంది 500లకు పైగా మార్కులు సాధించినట్లు పాఠశాల కరస్పాండెంట్ శశిర్ తెలిపారు.

సహజానంద హై స్కూల్‌లో..

నానిఈశ్వర్

మండల పరిధిలోని పెట్లూరు సహజానంద హైస్కూల్‌లో 73 మంది పదోతరగతి విద్యార్థులు పరీక్షలు రాశారు. అందులో 72 మంది పాసైనట్లు కరస్పాండెంట్ అడ్డాల శ్రీనివాసరావు తెలిపారు. నానిఈశ్వర్ 591 మార్కులు సాధించినట్లు ఆయన తెలిపారు.

హ్యాపికిడ్స్ హై స్కూల్ లో..

కొండపిలోని కామేపల్లి రోడ్డులోనున్న హ్యాపికిడ్స్ స్కూల్ విద్యార్థులు 33 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 31 మంది పాసైనట్లు పాఠశాల సిబ్బంది తెలిపారు. బి.భార్గవి 576 మార్కులు సాధించినట్లు తెలిపారు.

'యశ్వంత్' విద్యార్థులజయభేరి

బేస్తవారిపేట : యశ్వంత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు. జి.సాయి హర్షిణి 572, డిజహర్షిత 568, పి. స్ఫూర్తి 568, రజిని 561, వినిత, గౌరి 550 మార్కులు సాధించారు. ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను పాఠశాల డైరక్టర్ కర్నాటి గౌరి కృష్ణారెడ్డి, ఉపాధ్యాయులు అభినందించారు.

CHANGE OF NAME

I, KUDUMULLA INDUMATHI (Old Name) Resident of D.No. 2-164, Reddypalem, Chimakurthi, Prakasam District, A.P-523226. My Name has been changed to **KUDUMULA INDUMATHI** Here after my name is known as **KUDUMULA INDUMATHI**.

రబీ పంట వర్షార్పణం.. మొక్కజొన్నకు మొలకలు

ప్రజాశక్తి-భట్టిప్రోలు

రబీ సీజన్‌లో సాగుచేసిన మొక్కజొన్న పంట కురుస్తున్న వర్షాలకు వర్షార్పణం అయ్యింది. కొందరు రైతులు కండెలను గుట్టలుగా పోసి పరదాలు కప్పినా వర్షాలకు తడిసి గుట్టలలోనే వేడెక్కి గింజ రంగు మారుతుంది. అదే రీతిలో కొందరు పొలంలోనే ఉంచటంతో నిత్యం కురుస్తున్న వర్షాలకు మొలకెత్తి రైతును ఆందోళనకు గురి చేస్తోంది. శనివారం భారీ నుంచి అతి భారీ వర్షం కురిసి మరింత ఆందోళనకు గురిచేసింది. ఇదిలా వుండగా వేమూరు నియోజకవర్గంలో అన్ని మండలాల్లో మొక్కజొన్న రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. భట్టిప్రోలులో పరదాలపై ఆరబోసిన గింజలు తడిసి బూజుపట్టి రంగు మారింది. కొల్లూరు మండలం క్రాపలో పొలంలోనే కండే ఓదేలు తడిచి రేఖలో నుండే గింజలు మొలకేతాయి. ప్రస్తుతం రైతు పరిస్థితి ముందు గొయ్యి వెనుక నుయ్యి అన్న చందంగా మారిందని వాపోతున్నారు. కండె గుట్టలు పోసి పరదాలు కప్పినా తేమ అధికమై దెబ్బతింటుందని, పరదాలు తెరచి ఆరబెడితే ఎప్పుడు వర్షం వస్తుందో తెలియటం లేదని ఆందోళన చెందుతున్నారు. ధైర్యం చేసి కండెను గింజలు చేస్తే నిరంతర వర్షానికి గింజ ఫంగస్‌కు గురై దెబ్బతింటుందని వాపోతున్నారు.

కొల్లూరులో వర్షానికి తడిసి మొలకెత్తుతున్న మొక్కజొన్న కండెలు

భట్టిప్రోలు వర్షానికి తడిసి బూజుపట్టిన మొక్కజొన్న

కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి: కౌలు రైతు సంఘం

గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు దెబ్బతింటున్న మొక్కజొన్న పంటలను కొనుగోలు చేసేందుకు తక్షణమే ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని బాపట్ల జిల్లా కౌలు రైతు సంఘం అధ్యక్షులు తోడేటి సురేష్ డిమాండ్ చేశారు. వేమూరు మండలం వెల్లబాడు, కొల్లూరు మండలం రావికంపాడు గ్రామాలలో శనివారం ఆయన పర్యటించి మొక్కజొన్న పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డెల్టా ప్రాంతంలో పంటలను సాగు చేసేవారిలో 70 శాతం పైగా కౌలు రైతులే ఉన్నారని ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు తీవ్రంగా నష్టపోయేది కౌలు దారులేనన్నారు. దెబ్బతిన్న రంగుమారిన మొక్కజొన్నను ప్రభుత్వమే మద్దతు ధరకు కొనుగోలు చెయ్యాలని కోరారు. ఈయన వెంట కౌలు రైతులు మునిపల్లి కోటేశ్వరరావు, కొడాలి శ్రీను ఉన్నారు. అదేవిధంగా భట్టిప్రోలు మండలం ఓలేరు గ్రామంలో ఎంపిపి డివి లలితకుమారి, జెడ్పిటిసి టి ఉదయ్ భాస్కరి, సర్పంచ్ మెరుగు రంగారావు, ఏఓ మిరయ్యలు మొక్కజొన్న పంటను పరిశీలించారు.

వివేకానంద హైస్కూల్ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-శింగరాయకొండ

శింగరాయకొండ శ్రీ వివేకానంద హైస్కూల్ విద్యార్థులకు 10వ తరగతిలో మంచి మార్కులు సాధించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే మాల్యాద్రి తెలిపిన వివరాల ప్రకారం.. పాఠశాలలో చదువుతున్న ఎస్‌కె జబ్బర్ సుల్తాన్ 600 మార్కులు గాను 588 మార్కులు సాధించి మొదటి స్థానం లో నిలిచారన్నారు. ఆ విద్యార్థిని వారి తల్లిదండ్రులను, పాఠశాల సిబ్బంది ఘనం గా సత్కరించారు. పలు పాఠశాలలు మంచి మార్కులు సాధించాయని మండల విద్యాశాఖ అధికారి శివనారాయణ ప్రకటించారు.

అభినందనలు చెబుతున్న సిబ్బంది

విశ్వశాంతి విద్యార్థినికి 593 మార్కులు

ప్రజాశక్తి-భట్టిప్రోలు: ఈ ఏడాది మార్చిలో జరిగిన పదో తరగతి పరీక్షా ఫలితాలలో స్థానిక విశ్వ శాంతి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ విద్యార్థిని 593/600 సాధించి మండలంలో ప్రథమ స్థానంలో నిలిచినట్లు ఎంఇఓ పులి లాజర్ తెలిపారు. అలాగే సిద్దార్ధ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థిని కె అంజన 587/600 మార్కులు సాధించి ద్వితీయ స్థానంలో నిలిచారన్నారు. స్వాతి ఇంగ్లీష్ మీడియం పాఠశాలకు 581/600 మార్కులతో తృతీయ స్థానం లభించిందన్నారు. అంతేకాక సిద్దార్ధ పాఠశాల నూరు శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఆయన పేర్కొన్నారు. ఇదిలా వుండగా ఐలవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 59 శాతం, వెల్లటూరు జెడ్పి పాఠశాల 77 శాతం, పెసర్లంక జెడ్పి ఉన్నత పాఠశాల 63 శాతం, పెదపులివర్రు 32 శాతం, పల్లెకోన 70 శాతం ఉత్తీర్ణత సాధించా యన్నారు. టిఎం రావు ఎయిడెడ్ పాఠశాల 65 శాతం, సురేపల్లి విపిఅండ్‌జిఎస్‌ఎం 76 శాతం, విశ్వశాంతి 97 శాతం, మాతా పాఠశాల 87 శాతం, స్వాతి పాఠశాల 96 శాతం సాధించినట్లు ఆయన పేర్కొన్నారు.

నేహశ్రీ

బాపట్ల స్కూల్ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-బాపట్ల: పదో తరగతి ఫలితాల్లో బాపట్ల పబ్లిక్ స్కూల్ విద్యార్థులు అత్యంత ప్రతిభను కనబరిచారు. శనివారం పదో తరగతిలో విజయం సాధించిన విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సుబ్బరామయ్య మాట్లాడుతూ పదో తరగతి విద్యార్థులు ప్రత్తిపాటి పవన్ కుమార్ 588, పంగులూరి పూర్ణ సాయి శ్రీలక్ష్మి 586, బిట్టు రూప 581 మార్కులు సాధించి విజయకేతనం ఎగరవేశారని తెలిపారు. బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ పాలకవర్గం విద్యార్థులను అభినందించింది.

చైతన్య విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-అద్దంకి

పదో తరగతి పరీక్షా ఫలితాలలో శ్రీ చైతన్య విద్యార్థుల ప్రతిభ కనబరిచారని పాఠశాల ప్రిన్సిపాల్ రవీంద్రబాబు ఒక ప్రకటనలో తెలియజేశారు. జ్యోతి భువనేశ్వరి అత్యధికంగా 593 మార్కులతో ప్రథమ స్థానంలో నిలవగా, పి సిరి 590 మార్కులతో రెండో స్థానంలో నిలిచింది. వి సాహిత్య 589 మార్కులతో మూడో స్థానంలో నిలిచారు. మొత్తం 90 మంది విద్యార్థులు హాజరుకాగా వారిలో ఇద్దరు 590కి పైగా మార్కులు సాధించారు. 32 మంది విద్యార్థులు 550కి పైగా మార్కులు పొందారు. 60 మంది విద్యార్థులు 500 పైగా మార్కులు సాధించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ అనిల్, శ్రీహరి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జ్యోతి భువనేశ్వరి

జొన్న, మొక్కజొన్న పంటలను కొనుగోలు చేస్తాం: జెసి

ప్రజాశక్తి-రేపల్లె

రేపల్లె మండలంలోని అకాల వర్షానికి దెబ్బతిన్న జొన్న, మొక్కజొన్న పంటలను మార్క్‌ఫెడ్, కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోలు చేసి రైతులను ప్రభుత్వం ఆదుకోవడం జరుగుతుందని జిల్లా జాయింట్ కలెక్టర్ చామకూరి శ్రీధర్ తెలిపారు. శనివారం మండల పరిధిలోని బేతపూడి గ్రామంలో వర్షాలకు దెబ్బతిన్న జొన్న, మొక్కజొన్న పంట పొలాలను బాపట్ల జిల్లా జాయింట్ కలెక్టర్ చామకూరి శ్రీధర్ ఏడిఏ సయ్యద్ అక్తర్ హుస్సేన్ ఏఓ వి విజయబాబు జడ్పిటిసి బొర్రా లక్ష్మీ శ్రీనివాసరావు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కురుస్తున్న భారీ వర్షాలకు తడిసిన జొన్న కండెలు బూజుపట్టి రంగు మారడం గమనించామని తెలిపారు. తడిచిన పంటలను గాలి తగిలే విధంగా ఇంటిలోగాని అవరణలోగాని అరబెట్టుకోవాలని సూచించారు. తడిసిన కండెలపై 5శాతం ఉప్పు పలుచగా చల్లి కింద మీద బాగా కలిపితే మొలకలు రావని తెలిపారు. వీలైనంత వరకు నీటిలో తడవకుండా పట్టాలు కప్పాలని అన్నారు. వర్షాలు తగ్గిన వెంటనే నూర్పిడి చేయాలని సూచించారు.

విరిసిన విద్యా కుసుమం కీర్తన

ప్రజాశక్తి-పామూరు

తూర్పు కోడిగుడ్లపాడు గ్రామంలో విద్యార్థిని కీర్తన విరిసిన విద్యా కుసుమం అని కనిగిరి మాజీ ఏఎంసి చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ ప్రశంసించారు. పదో తరగతి ఫలితాలలో ఆల్ఫా స్కూల్ ఫస్ట్ రావడమే కాకుండా మండలంలో ద్వితీయ ర్యాంకు సాధించి 593 మార్కులతో విజయం సాధించింది. కీర్తిశేషులు దారపనేని చంద్రమౌళి సతీమణి శ్రీకళ పుత్రిక అయినటువంటి కీర్తన భవిష్యత్తులో ఇంకా ఎన్నో ర్యాంకులు సాధించి ఎన్నో ఉన్నత విద్యార్హతలు పొందాలని ఆకాంక్షిస్తున్నానని తెలిపారు. ఈ సందర్భంగా కీర్తనను దారపనేని చంద్రశేఖర్ అభినందించారు.

అనుమతి లేకుండానే పనులా?

ప్రజాశక్తి-సంతమాగులూరు: గ్రామ పంచాయతీ తీర్మానం లేకుండానే 37 లక్షల రూపాయల పనులను ప్రారంభిస్తున్న నాయకులపై చట్టపరమైన, శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని ఏల్చూరు గ్రామ పంచాయతీ సర్పంచి మందా సూరిబాబు శనివారం మండల పరిషత్ కార్యాలయంలో జిల్లా పంచాయతీ అధికారి ఏ రమేష్‌కు ఫిర్యాదు చేశారు. ఏల్చూరు గ్రామ పంచాయతీకి సంబంధించి గతంలో జరిగిన పనుల అవకతవకలపై సర్పంచి సూరిబాబు జిల్లా అధికారులకు ఫిర్యాదు చేశారు. దీంతో శనివారం డిజిపిఓ సురేష్ విచారణలో పాల్గొన్నారు. అయితే ఇందుకు సంబంధించిన బదిలీ అయిన ఎంపీడీవో ఎం సాంబశివరావు ఈ విచారణకు హాజరు కాలేదు. 6-3-2021 సంవత్సరంలో ప్రత్యేక అధికారి పాలన సమయంలో చేయని పనులను, పంచాయతీ ఏర్పడిన తర్వాత, పంచాయతీ ఆమోదం లేకుండానే, ఏల్చూరు నుంచి అడవిపాలెం వరకు గ్రావెల్ రోడ్డు 14 లక్షల రూపాయలతో, అలాగే ఏల్చూరు నుంచి మతుకుమల్లి వైపు గ్రావెల్ రోడ్డుకు రూ.9 లక్షలు, ఎస్సీ కాలనీలో కమ్యూనిటీ హాలు పూర్తి చేసేందుకు 14 లక్షల రూపాయల పనులు చేపట్టారు. ఈ పనులకు పంచాయతీ ఆమోదం లేకుండా 27-5-2022న టెక్నికల్ మంజూరును అద్దంకి డిఈఈ, పిఆర్ వారు ఇచ్చారని తెలిపారు. పైన తెలిపిన పనులకు ఎంపీడీవో 6-9-2022న వర్క్ ఆర్డర్ ఇచ్చారన్నారు. దీంతో గ్రామంలోని తమ వ్యతిరేక నాయకులు ఈ ఏడాది మార్చి నెలలో ఆయా పనులను ప్రారంభించారని సూరిబాబు ఫిర్యాదు చేశారు. పైన తెలిపిన పనులకు సంబంధించి ఎటువంటి బిల్లుల చెల్లింపులు జరపకుండా నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు. విచారణకు హాజరుకాని అధికారులపై చర్యలు తీసుకుంటామని, సర్పంచి ఫిర్యాదుపై సదుపరి విచారణ తేదీని ప్రకటిస్తామని డిజిపిఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈఓఆర్డి ప్రసాదరావు, ఏల్చూరు గ్రామ మాజీ సొసైటీ అధ్యక్షులు దుద్దేల గాలెయ్య, తదితరులు పాల్గొన్నారు.

బైకులు ఢీకొని ముగ్గురికి గాయాలు

ప్రజాశక్తి-పంగులూరు

ఎదురు ఎదురుగా వస్తున్న రెండు మోటర్ సైకిళ్ల ఢీకొన్న సంఘటనలో ముగ్గురు గాయపడ్డారు. ఈ సంఘటన శనివారం రాత్రి పంగులూరు మార్కెట్ యార్డ్ ఎదురుగా పంగులూరు-మల్లవరం రోడ్డులో జరిగింది. 108 సిబ్బంది అందించిన సమాచారం మేరకు.. మండలంలోని బూదవాడ గ్రామానికి చెందిన తన్నీరు అనిల్, మరో వ్యక్తి శనివారం రాత్రి 8.30 గంటల సమయంలో పంగులూరు నుంచి బూదవాడకు మోటార్ సైకిల్‌పై వెళ్తున్నారు. అదే సమయంలో చిన్న మల్లవరం గ్రామానికి చెందిన మల్లవరపు వెంకటరావు, ఆయన తండ్రి కోటిలింగం, మరో వ్యక్తి మోటార్ సైకిల్‌పై పంగులూరు వస్తున్నారు. పంగులూరులోని మార్కెట్ యార్డు ఎదురుకు వచ్చేసరికి రెండు బైకులు బలంగా ఢీకొనడంతో, మల్లవరపు వెంకటరావుకు, ఆయన తండ్రి కోటిలింగానికి, తన్నీరు అనిల్‌కు గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న పంగులూరు 108 సిబ్బంది వెంటనే వారిని అద్దంకి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మల్లవరపు వెంకటరావుకు కాలు విరగగా, ఆయన తండ్రి కోటిలింగానికి స్వల్ప గాయాలయ్యాయని తెలిపారు. తన్నీరు అనిల్ కాలు బాగా కోసుకోవడం వలన రక్తస్రావం అయినట్లు 108 సిబ్బంది తెలిపారు. రేణింగవరం ఎస్ఐ కేకే తిరుపతిరావు సంఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు.

గాయపడ్డ తన్నీరు అనిల్

ప్రైవేటు బస్సు బోల్తా.. 26 మందికి గాయాలు

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

ప్రైవేటు బస్సు శ్రీశైలం వెళ్తూ బోల్తా పడి 26 మందికి గాయాలైన సంఘటన శనివారం చోటు చేసుకుంది. వివరాల ప్రకారం.. తెలంగాణ రాష్ట్రంలోని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొండ్రగుంట్ల మండలం మద్దుకొండ గ్రామానికి చెందిన భక్తులు ఏపి 06 టిజి 2907 ప్రైవేటు బస్సుతో పాటు మరో బస్సులో శ్రీశైలం దేవస్థానానికి బయలుదేరారు. మార్గమధ్యంలో పెద్ద దోర్నాల మండలం చిన్నారుట్ల సమీపంలో గల నల్లమల ఘాట్ రోడ్డులో అదుపు తప్పి పై నెంబర్ గల బస్సు బోల్తా పడింది. దీంతో 26 మందికి గాయాలయ్యాయి. గాయపడిన వారిని 108 సహాయంతో నంద్యాల జిల్లా సున్నిపెంట ప్రభుత్వ వైద్యశాలలో చేర్పించారు. దోర్నాల ఎస్ఐ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ట్రాఫిక్‌ను నియంత్రించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

పంచాయతీ కార్యదర్శి మృతి

ప్రజాశక్తి-కొల్లూరు: కొల్లూరుకు చెందిన పంచాయతీ కార్యదర్శి ఏ మారుతి ప్రసాద్ 46 సంవత్సరాలు అకస్మాత్తుగా గుండుపోటుతో శనివారం కొల్లూరులో ఇంటి వద్ద మృతి చెందారు. ప్రస్తుతం తెనాలి మండలం జగడగుంట పాలెం పంచాయతీ కార్యదర్శిగా పనిచేస్తున్నాడు. మృతుడికి ఎమ్మెల్యే అన్నాబత్తిన శివకుమార్ నివాళులర్పించారు. మృతుని కుటుంబాన్ని పరామర్శించి సానుభూతి తెలిపారు.

అరవై ఏడు శాతం ఉత్తీర్ణత

ప్రజాశక్తి-అమృతలూరు

అమృతలూరు మండలంలో పదో తరగతి పరీక్షల్లో 67శాతం ఉత్తీర్ణత నమోదయింది. మండలంలో మూల్పూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని ఎం అభి 554 మార్కులు, పెదపూడి జడ్పీ హైస్కూల్ విద్యార్థిని షేక్ హసీమ ఫిర్దోజ్ 520, మోపర్రు జడ్పీ హైస్కూల్ విద్యార్థిని కె హర్షిణి, 544, తురిమెళ్ల హైస్కూల్ విద్యార్థి డి మేఘన 489, అమృతలూరు హైస్కూల్ విద్యార్థిని సిహెచ్ మౌనిక 572, గోవాడ హైస్కూల్ విద్యార్థి జి రాజ్ కమల్ 442, ఇంటూరు హైస్కూల్ విద్యార్థి జె హారిక 558, ప్యాపర్రు హైస్కూల్ విద్యార్థి ఎస్‌కె సుల్తానా 511, కూచిపూడి హైస్కూల్ విద్యార్థి ఎన్ మానస, కూచిపూడి ప్రైవేట్ పాఠశాల విద్యార్థి దియాఎస్ నాయర్ 581 మార్కులు సాధించారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు అభినందించారు.

'పది' విద్యార్థుల అత్యుత్తమ ఫలితాలు

ప్రజాశక్తి-అద్దంకి

పదో తరగతి పరీక్షా ఫలితాలలో అద్దంకి విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. బాపట్ల జిల్లాలో రెండో స్థానాన్ని కైవసం చేసుకున్నారు. బెల్ అండ్ బెనట్టు హైస్కూల్‌కు చెందిన విద్యార్థి అనపర్తి రమేష్ అత్యధికంగా 594 మార్కులు సాధించి మండలంలో మొదటి స్థానంలో నిలవగా హెూలీ ఫెయిత్‌కు చెందిన నిడమానూరి సాయి లిఖిత, కొండముది యశ్వంత్ కుమార్ లు 593 మార్కులు సాధించి ద్వితీయ స్థానంలో నిలిచారు. అదే పాఠశాలకు చెందిన పచ్చవ గౌతమి 591 మార్కులతో తృతీయ స్థానంలో నిలిచారు. మొత్తం మండలంలో 1169 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 83.4 శాతం ఉత్తీర్ణతతో 975 మంది ఉత్తీర్ణులయ్యారు. బాలురు 444 మంది పాస్ అవ్వగా బాలికలు 531 మంది ఉత్తీర్ణులయ్యారు. బెల్ అండ్ బెనట్టు హై స్కూల్‌కు చెందిన పసుపులేటి సరస్వతి 585 మార్కులతో పాఠశాలలో ద్వితీయ స్థానం సాధించారు. భవిష్య హైస్కూల్‌కు చెందిన రోహిత్ ఆనంద్ 581 మార్కులతో ఆ పాఠశాలలో ప్రథమ స్థానం సాధించగా ఎం విజయలక్ష్మి 578 మార్కులతో ద్వితీయ స్థానం సాధించారు. ఆర్కిడ్స్ స్కూల్ విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించారు. నూరు శాతం ఉత్తీర్ణతతో 29 మంది విద్యార్థులు 500కు పైగా మార్కులు సాధించినట్లు బెల్ అండ్ బెనెట్ కరస్పాండెంట్ విజయ్ కుమార్ తెలిపారు. 56 మంది విద్యార్థులు 500కు పైగా మార్కులు సాధించినట్లు హెూలీ ఫెయిత్ కరెస్పాండెంట్ హెప్సిబా అరుణ్ కుమార్ తెలిపారు. 24 మంది విద్యార్థులు 500 పైగా మార్కులు సాధించినట్లు భవిష్య హైస్కూల్ కరస్పాండెంట్ పి మధు తెలిపారు. అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు ఆయా పాఠశాలల యాజమాన్యాలు అభినందనలు తెలిపి మిఠాయిలు పంచుకున్నారు.

నిడమానూరి సాయి నికిత, కొండమూడి యశ్వంత్ కుమార్, ఎం విజయలక్ష్మి, పచ్చవ గౌతమి, రోహిత్ ఆనంద్

సుప్రజకు స్వీటు తినిపిస్తున్న తల్లిదండ్రులు

వలపర్ల హైస్కూల్ విద్యార్థిని ప్రతిభ

ప్రజాశక్తి-మార్టూరు రూరల్ / పంగులూరు

మండల పరిధిలోని వలపర్ల జడ్పీ హైస్కూల్ విద్యార్థిని పోలిశెట్టి సుప్రజ 593 మార్కులు సాధించి జిల్లాలోనే టాపర్‌గా నిలిచింది. 149 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 142 మంది ఉత్తీర్ణులైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు, తెనాలి ఇన్‌ఛార్జి డిప్యూటీ డీఈఓ మన్నెం నిర్మల రూబెన్ తెలిపారు. ఈ విద్యార్థిని పంగులూరు మండలం రామకూరు గ్రామానికి చెందిన వంశీకృష్ణ, అంజనీకుమారిల పుత్రిక. మండలంలోని కోనంకి, మార్టూరు, ద్రోణాదుల, కోలలపూడి జడ్పీ హైస్కూల్ విద్యార్థులు ఉప్పలపాటి యు పురంధరేశ్వరి 560, దివ్యశ్రీ 551, సాత్విక్ 547, కుంచపు సంధ్య 547 మార్కులు సాధించి ప్రతిభ చాటారు.

పది ఫలితాలలో విజ్ఞాన భారతి స్కూల్ ప్రతిభ

ప్రజాశక్తి-చీరాల

కేలం బిందుశ్రీ

చీరాల విజ్ఞాన భారతి హైస్కూల్ పదో తరగతి ఫలితాలలో నూటికి నూరు శాతం ఫలితాలను సాధించటమే గాక స్వర్ణ గ్రామానికి చెందిన కేలం బిందుశ్రీ 600 మార్కులకు గాను 595 మార్కులు సంపాదించి రికార్డు సృష్టించినట్లు డైరెక్టర్ టి భూపేంద్ర, ప్రిన్సిపాల్ షేక్ కరీముల్లా తెలిపారు. మొత్తం 145 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా 145 మంది ఉతీర్ణత సాధించడమే గాక, 71 మంది విద్యార్థులు 500 పైగా మార్కులు సంపాదించ గలిగారని తెలిపారు. కాగా ఉతీర్ణత సాధించిన విద్యార్థులను, శిక్షణ ఇచ్చిన ప్రిన్సిపాల్, సిబ్బందిని కళాశాల డైరెక్టర్లు మేజర్ డాక్టర్ రోశయ్య, టి భూపేంద్ర, ఎం బ్రహ్మయ్య, జి సుబ్బారావు అభినందించారు.

కర్లపాలెం పబ్లిక్ స్కూల్ విద్యార్థినికి మొదటి ర్యాంక్

ప్రజాశక్తి-కర్లపాలెం

తనూజ స్వాతి

పదో తరగతి పరీక్ష ఫలితాలలో కర్లపాలెం మండలం కర్లపాలెం పబ్లిక్ స్కూల్‌కు చెందిన దోగుపర్తి సరజిత్ తనూజ స్వాతి (585/600) మార్కులతో మొదటి ర్యాంక్ సాధించిందని పాఠశాల యాజమాన్యం తెలిపింది. రెండో స్థానంలో జడ్పీ హైస్కూల్ చింతయపాలెం జి బాలాజీ 574 మార్కులు సాధించగా, మూడో స్థానంలో హై వెండ్ హైస్కూల్ కె మహాలక్ష్మి 565 మార్కులు సాధించింది. కర్లపాలెం మండలం మొత్తం మీద 409 మంది పరీక్షలకు హాజరు కాగా 241 మంది పాసయ్యారు. వీరిలో 128 మంది విద్యార్థినులు, 113 మంది విద్యార్థులు ఉన్నారు. 10వ తరగతి పరీక్ష ఫలితాలలో అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థినీ విద్యార్థులకు అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది అభినందనలు తెలిపారు.

సత్తా చాటిన జడ్పీ విద్యార్థులు

ప్రజాశక్తి-మేదరమెట్ల

పూజితకు స్వీటు తినిపిస్తున్న దృశ్యం

పదో తరగతి పరీక్ష ఫలితాల్లో మండలంలోని విద్యార్థులు ప్రతిభ చూపారు. మేదరమెట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన కె పూజితశ్రీ 583 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచింది. రావినూతల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు సంబంధించిన బి విజయలక్ష్మి 582 మార్కులతో మండలంలో రెండో స్థానాన్ని కైవసం చేసుకుంది. మేదరమెట్ల సెయింట్ ఆర్నాల్డ్స్ పాఠశాలకు సంబంధించి ఏ పల్లవి 580 మార్కులు సాధించి మూడో స్థానంలో ఉంది. మండలం మొత్తం మీద 485 మంది పదో తరగతి పరీక్షలకు హాజరు కాగా 431 మంది ఉత్తీర్ణులైనట్లు ఎంఈఓ ఎల్ పున్నయ్య తెలిపారు.

591 మార్కులతో ప్రథమ స్థానం

ప్రజాశక్తి-రేపల్లె

జక్కా యశ్వంత్

పదో తరగతి పరీక్షా ఫలితాలలో జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థులు అత్యున్నత ఫలితాలు సాధించి జిల్లాకు వన్నె తెచ్చారు. కార్పొరేట్, ప్రైవేట్ పాఠశాలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు పదిలో ఉత్తమ ఫలితాలు సాధించారు. జిల్లాలోని పెటేరు, పందిళ్లపల్లి జడ్‌పి పాఠశాలల విద్యార్థులు 591 మార్కులతో జిల్లా టాపర్స్‌గా నిలిచారు. మండలంలోని పెటేరు జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థులు సత్తా చాటారు. పాఠశాలకు చెందిన జక్క యశ్వంత్ 591 మార్కులు సాధించి స్కూల్ టాపర్‌గా నిలిచాడు. బాపట్ల జిల్లాలోని ప్రభుత్వ హైస్కూల్స్‌లో ప్రథమ శ్రేణి మార్కులు సాధించి జిల్లా టాపర్‌గా నిలిచాడు. 579 మార్కులతో కొండ లోకేష్ ద్వితీయ స్థానం సాధించగా, మల్లిపెద్ది శ్రావ్య 572 మార్కులు సాధించి తృతీయ స్థానంలో నిలిచింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు పావులూరి కృష్ణ మోహన మాట్లాడుతూ పాఠశాలలో మొత్తం 118 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలకు హాజరయ్యారని తెలిపారు. వీరిలో 91 మంది విద్యార్థులు ఉన్నత ఫలితాలు సాధించారని తెలిపారు. 500 మార్కులకు పైగా సాధించిన విద్యార్థులు 16 మంది ఉండటం పాఠశాలకు గర్వకారణం అన్నారు. పాస్ పర్సెంటేజ్‌ను తీసుకుంటే 77 శాతంగా ఉందన్నారు. ఈ మేరకు ఉత్తమ ఫలితాలు సాదించేందుకు కృషి చేసిన ఉపాధ్యాయులకు, విద్యార్థులకు, తల్లిదండ్రులకు అభినందనలు తెలిపారు.

విజేత విద్యాలయంలో నూరు శాతం ఉత్తీర్ణత

ప్రజాశక్తి-పిట్టలవాని పాలెం: పదో తరగతి పరీక్షా ఫలితాలలో పిట్టలవానిపాలెం మండలం రెడ్డిపాలెం గ్రామంలోని విజేత విద్యాలయం నూరు శాతం ఉత్తీర్ణత సాధించి మండలంలోనే అగ్రగామిగా నిలిచింది. ఈ సందర్భంగా ప్రిన్సి పాల్ శ్రీనివాసరావు మాట్లాడారు. విజేత విద్యాలయంలో మొత్తం పదో తరగతి విద్యార్థులు 31 కాగా వారిలో ఫస్ట్ క్లాస్‌లో పాసైన వారు 30 మంది కాగా, ద్వితీయ స్థానంలో క్లాస్‌లో ఉత్తీర్ణత సాధించిన వారు ఒకరు ఉన్నారు. దీనితో 100 శాతం ఉత్తీర్ణత లభించింది. 500 మార్కులకు పైగా సాధించిన వారు 12 మంది, స్కూల్ ప్రథమ స్థానం కారంకి అభిరామ్ 571 మార్కులు, ద్వితీయ స్థానం ఎనుముల నాగగిరిధర్ 561 మార్కులు, తృతీయ స్థానం బడుగు సాయిలోకేష్ 557 మార్కులు సాధించారు. అన్నారు. గ్రామీణ ప్రాంతంలో ఉత్తమ విద్య అందించి భావితరాలకు బాటలు వేయటం తమ అదృష్టంగా భావిస్తున్నాం అన్నారు.

చెరుకుపల్లి హైస్కూల్ విద్యార్థి సత్తా

ప్రజాశక్తి-చెరుకుపల్లి

చందు చరణ్ కుమార్

చెరుకుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి చందు చరణ్ కుమార్ 583 మార్కులతో చెరుకుపల్లి మండల ప్రథమ స్థానం సాధించాడు. మండల పరిధిలో 69.4 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఇఒ టి నవీన్ కుమార్ తెలిపారు. మొత్తం 642 మంది విద్యార్థులు హాజరవగా 430 మంది విద్యార్థులు పాస్ అయినట్లుగా ఆయన తెలిపారు. కావూరు ఏపీ రెసిడెన్షియల్ బాలికల పాఠశాల విద్యార్థిని సిహెచ్ జయలక్ష్మి 573 మార్కులతో ద్వితీయ స్థానం సాధించినట్లు తెలిపారు. గుళ్లపల్లి జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థిని షేక్ హఫీఫా జాన్ 572 మార్కులతో తతీయ స్థానం సాధించింది. మండల స్థాయిలో మొదటి మూడు స్థానాలు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు సాధించడం గమనార్హం.

జయలక్ష్మి

పదో తరగతి ఫలితాల్లో 'రాయల్' హవా

ప్రజాశక్తి-మార్టూరు రూరల్

అశ్విని అభినయ

రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన పదో తరగతి ఫలితాల్లో మార్టూరు రాయల్ హైస్కూల్ విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణతతో అత్యధిక మార్కులు సాధించి మండలంలో ప్రథమ స్థానంలో నిలిచారు. రాయల్ హై స్కూల్ విద్యార్థిని ఏ యశ్వని అభినయ 586, డి అశ్విని 586 మార్కులతో ప్రథమ స్థానం లోనూ, కుడారి యోషితా 581, ఇ బ్రహ్మేంద్ర 581 మార్కులతో ద్వితీయ స్థానంలోనూ, 580 మార్కులు సాధించిన సలామ్ తృతీయ స్థానంలో నిలిచారు. 28 మంది విద్యార్థులు 550 మార్కులు సాధించగా, 77 మంది విద్యార్థులు 500 పైగా మార్కులు సాధించి మండలంలో 100 శాతం ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులుగా నిలిచారు. ఈ సందర్భంగా రాయల్ విద్యాసంస్థల చైర్మన్ పేరం రవీంద్రబాబు, ఇన్‌ఛార్జి కుడారి మధు బాబు, ప్రధానోపాధ్యాయులు డివి బాలసుబ్రమణ్యం విద్యార్థులను అభినందించారు.

కుడారి యోషిత

శ్రీ చైతన్య, శ్రీనివాస, హర్షిణి విద్యార్థుల ప్రతిభ

పట్టణంలోని శ్రీ చైతన్య విద్యార్థి నార్నెపాటి సంజయ్ భరద్వాజ్ 590, శ్రీనివాస విద్యాసంస్థల విద్యార్థులు మారెళ్ల దేవిశ్రీ 576, ఐ మణికంఠ 575, కె నందిని 574 మార్కులు సాధించగా పాఠశాలకు చెందిన 55 మంది విద్యార్థులు ఉత్తీర్ణులైనట్లు సంస్థ కరస్పాండెంట్ వీరగంధం శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయులు పి సురేష్ తెలిపారు. హర్షిణి పాఠశాలకు చెందిన జి సాయి శైలజ 576, వివేకానంద పాఠశాలకు చెందిన ఏం హనుమ శ్రీ సంతోష్ 573 మార్కులు సాధించి ఆయా పాఠశాలల్లో ప్రథమ స్థానంలో నిలిచారు.

ఉన్నత పాఠశాలలో ఉత్తమ ఫలితాలు

ప్రజాశక్తి-కొల్లూరు

పదో తరగతి ఫలితాల్లో కొల్లూరు జెడ్‌పి గర్ల్స్ హైస్కూల్‌లో డి ధనలక్ష్మి 600కు గాను 579 మార్కులు సాధించి ప్రథమ స్థానం సాధించింది. సుకన్య 600 గాను 566 మార్కులు సాధించి ద్వితీయ స్థానంలో నిలిచింది.

వీళ్లిద్దరూ కొల్లూరు మండల టాపర్స్‌గా నిలిచారు. వీళ్లిద్దరినీ స్కూల్ హెడ్‌మాస్టర్ ఉపాధ్యాయులు అభినందించారు.

సత్తా చాటిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని

దంతం విష్ణుప్రియ

ప్రజాశక్తి-వేటపాలెం: మండల పరిధిలోని పందిళ్లపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని పదో తరగతి ఫలితాల్లో సత్తా చాటింది. వేటపాలెం మండలంలో 591 మార్కులతో దంతం విష్ణుప్రియ ప్రథమ స్థానం సాధించింది. పేరిశెట్ల పల్లవి 582 మార్కులతో ద్వితీయ స్థానం, పృథ్వీ కార్తీక సాయి మోహన్ 580 మార్కులతో మూడో స్థానంలో నిలిచారు. పందిళ్లపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్ 64 శాతం ఉత్తీర్ణత సాధించింది. దేశాయిపేట జిల్లా పరిషత్ హై స్కూల్‌లో 13 మందికి గాను ఏడుగురు పాసయ్యారు. దండే పల్లవి 554 మార్కులతో స్కూల్ ఫస్ట్ వచ్చింది. కొత్తపేట జిల్లా పరిషత్ హై స్కూల్‌లో 192 మందికి గాను 124 మంది విద్యార్థులు పాసయ్యారు. 580 మార్కులతో టీ చాతుర్యశ్రీ స్కూల్ ఫస్ట్ వచ్చింది. అక్కయ్యపాలెం జిల్లా పరిషత్ హైస్కూల్లో 29 మందికి గాను 11 మంది ఉత్తీర్ణులయ్యారు. 467 మార్కులతో జె లక్ష్మీ తిరుపతమ్మ స్కూల్ ఫస్ట్ వచ్చింది. వేటపాలెం బాలికల జిల్లా పరిషత్ హైస్కూల్‌లో 169 మందికి గాను 86 మంది ఉత్తీర్ణులయ్యారు. 562 మార్కులతో బి భవిత స్కూల్ ఫస్ట్ సాధించింది. మహాత్మ జ్యోతిబాపూలే బీసీ బాయ్స్ రెసిడెన్షియల్ స్కూల్ 72 మంది విద్యార్థులకు గాను 64 మంది 89 శాతంగా నిలిచారు. 564 మార్కులతో జి వీరప్రసాద్ స్కూల్ ఫస్ట్ వచ్చారు.

ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-కనిగిరి

పదో తరగతి పరీక్ష ఫలితాల్లో ప్రభుత్వ ఉన్నత పాఠశాలల విద్యార్థులు ప్రతిభను చాటారు. పాతపాడు జడ్‌పి ఉన్నత పాఠశాలలో 35 మందికి 32 మంది ఉత్తీర్ణత సాధించారు. మహేంద్ర 568 మార్కులు సాధించాడు. చింతలపాలెం జడ్‌పి ఉన్నత పాఠశాలలో 41 మందికి 17మంది, లింగారెడ్డిపల్లి ఉన్నత పాఠశాలలో 20 మందికి 19మంది, తాళ్లూరు జడ్‌పి ఉన్నతపాఠశాలలో 45మందికి 31 మంది, ఏరువారిపల్లి ఉన్నత పాఠశాలలో 59 మందికి 49మంది, దిరిశవంచ ఉన్నత పాఠశాలలో 57 మందికి 39 మంది, కంచర్లవారిపల్లి ఉన్నత పాఠశాలలో 135 మందికి 120మంది ,గురువాజిపేట ఉన్నత పాఠశాలలో 41 మందికి 41మంది , కనిగిరి ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో 85 మందికి 39 మంది , కనిగిరి బాలికల ఉన్నత పాఠశాలలో 144 మందికి 91 మంది, కెజిబివిలో 33 మందికి 25 మంది ఉత్తీర్ణత సాధించారు. **పొదిలి :** మండల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు పదో తరగతి పరీక్ష ఫలితాల్లో విద్యార్థులు ఉత్తమ మార్కులు సాధించినట్లు ఎంఇఒ శ్రీనివాస రెడ్డి తెలిపారు. ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో 96 మందికి 58 మంది పాసైనట్లు తెలిపారు. ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో 250 మందికి 131 మంది, పొదిలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 66 మందికి 25, ఉప్పలపాడు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో 55 మందికి 29 మంది, కెజిబివి జువ్వలేరు పాఠశాలలో 30 మందికి ఎనిమిది మందిఉత్తీర్ణత సాధించినట్లు వివరించారు. ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థిని భువనేశ్వరి 571 మార్కులు, ప్రభుత్వ బాలికల పాఠశాల విద్యార్థిని షేక్ నజీరా భాను, అశ్విని 547 మార్కులు, ఉప్పలపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని అమూల్య 567 మార్కులు సాధించినట్లు ఎంఇఒ తెలిపారు. **కొండపి :** మండల పరిధిలోని నేతివారిపాలెం జడ్‌పి స్కూల్‌లో 26 మంది విద్యార్థులకు గానూ 10 మంది పాస్ అయ్యారు. 61.54 శాతం ఉత్తీర్ణత నమోదైంది. డి.మదన్ 540 సాధించారు. వెన్నూరు హై స్కూల్‌లో 44 మందికి గానూ 31 మంది ఉత్తీర్ణత సాధించారు. కె. వసంతలక్ష్మి 523 సాధించింది. ముప్పవరం హైస్కూల్‌లో ఐదుగురికి గానూ ముగ్గురు పాస్ అయ్యారు. కె.నాగచరన్ 420 మార్కులు సాధించాడు. కె.ఉప్పలపాడు హైస్కూల్‌లో 28 మందికి గానూ 24 మంది పాస్ అయ్యారు. కె.రేమంత్ 509 మార్కులు సాధించాడు. కొండపి భ్రుత్వ ఉన్నత పాఠశాలలో 110 మందికి గానూ 71 మంది ఉత్తీర్ణత సాధించారు. ఎం.చిన్ని 527 మార్కులు సాధించారు. పెదకండ్లగుంట హైస్కూల్‌లో 27 మంది కి గానూ 21 మంది పాస్ అయ్యారు. పెట్లూరు హైస్కూల్‌లో 16 మందికి గానూ 11 మంది ఉత్తీర్ణత సాధించారు. ఎన్.నందకిశోర్ 524 మార్కులు సాధించారు. స్థానిక గురుకుల పాఠశాలలో 77 మందిగానూ అందరూ పాస్ నూరు శాతం ఉత్తీర్ణత సాధించారు. జి.దీప్తి 567 మార్కులు సాధించింది. **అర్ధవీడు :** పదో పరీక్షల్లో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని కె.స్రవంతి 509 మార్కులు సాధించింది. ఈ సందర్భంగా స్రవంతిని ఎంఇఒ అబ్దుల్ అజీమ్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జమ్ములదిన్నె బాలసుబ్రమణ్యం, ఉపాధ్యాయులు అభినందించారు. గురుకుల పాఠశాలకు చెందిన అమర్ 545 మార్కులు సాధించాడు. ఈ సందర్భంగా అమర్‌నుకళాశాల ప్రిన్సిపల్ బండి బలరాంరెడ్డి, ఉపాధ్యాయులు అభినందించారు. **యర్రగొండపాలెం** : పదో తరగతి పరీక్ష ఫలితాల్లో యర్రగొండపాలెం ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఉత్తమ సాధించి ప్రతిభ కనబరిచారు. 163 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 99 మందిఉత్తీర్ణత సాధించారు. వి.శ్రిత దేవరాయ 576, షేక్ ఆరిఫ్ 567, షేక్ ఆసిఫా తబసుం 566, గౌతం కష్ణ 565. యశ్వంత్ నాయక్ 563 మార్కులు సాధించారు.**హనుమంతునిపాడు** : పదో తరగతి పరీక్షా ఫలితాల్లో మండల పరిధిలోని మహ్మందాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు రామినేని రేవంత్‌కుమార్, పల్లపోలు త్రివేణి 575 మార్కులు సాధించారు. ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను ఎంఇఒ పెద్దిరాజు, రమణయ్య. ఉపాధ్యాయులు అభినందించారు.

పేదల సంక్షేమమే ధ్యేయం : ఎమ్మెల్యే



ప్రభుత్వ పథకాల గురించి వివరిస్తున్న ఎమ్మెల్యే

ప్రజాశక్తి-కొనకనమిట్ల

పేదల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే కుందురు నాగార్జున రెడ్డి తెలిపారు. మండల పరిధిలోని సిద్ధవరం పంచాయతీలో గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గడపగడపకూ తిరిగి ప్రభుత్వ అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉడుముల శ్రీనివాసరెడ్డి, సర్పంచి రావినూతల మరియమ్మ, ఇమ్మానియేలు, ఎంపిటిసి షేక్ మీరావలి, ఎంపిపి మోరబోయిన మురళీకృష్ణ, జడ్‌పిటిసి అక్కిదాసరి ఏడుకొండలు, వైసిపి మండల కన్వీనర్ మోరబోయిన శంకర్‌రెడ్డి, ఎస్‌సి సెల్ మండల అధ్యక్షుడు బూదాల థామస్, రేగడపల్లి సింగిల్‌విండో అధ్యక్షులు కామసాని వెంకటేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు. **పిసిపల్లి :** సిఎం జగన్మోహన్‌రెడ్డితోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్‌యాదవ్ తెలిపారు. మండల పరిధిలోని పెదఇర్లపాడులో నూతనంగా నిర్మించిన సచివాలయ భవనాన్ని శనివారం ప్రారంభి ంచారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సిఎం జగన్మోహన్‌రెడ్డి పలు సంక్షేమ కార్యక్రమాలను ప్రవేశపెట్టి పేదలందరికీ ఆర్థిక సహకారం అందేలా కృషి చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం పెదఇర్లపాడులో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి అత్యాల జఫన్య, జడ్‌పిటిసి పి.లక్ష్మీకాంతం ఒకేరెడ్డి, సింగిల్‌విండో అధ్యక్షుడు పోలు జయరామిరెడ్డి, ఎంపిటిసిలు చెరుకూరి సతీష్, మైలా రవణమ్మ, భూమిరెడ్డి కొండారెడ్డి, శీలం సుదర్శనం, సర్పంచులు పోలం లక్ష్మీదేవి, పరిమి వెంకటరావు, మేకల మాల్యాద్రి, బి.దత్తాత్రేయరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శాస్త్రీయ దక్పథాన్ని పెంపొందించాలి : జెవివి

సమావేశంలో పాల్గొన్న నాయకులు

ప్రజాశక్తి-మార్కాపురం

ప్రజల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని జన విజ్ఞాన వేదిక జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్ బి.శరత్ సూచించారు. స్థానిక శ్రీ రెడ్డి మహిళా జూనియర్ కళాశాలలో జన విజ్ఞాన వేదిక డివిజన్ కమిటీ సమావేశం శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్ శరత్ మాట్లాడుతూ ప్రజల్లో శాస్త్రీయ దక్పథాన్ని పెంపొందించకపోతే నష్టం జరుగుతుందన్నారు. జన విజ్ఞాన వేదిక జిల్లా కార్యదర్శి సిహెచ్ జయప్రకాష్ మాట్లాడుతూ నూతన పాఠ్య పుస్తకాల్లో డార్విన్ సిద్ధాంతాన్ని తిరిగి పునరుద్ధరించాలన్నారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక మార్కాపురం డివిజన్ కార్యదర్శి ఏనుగుల రవికుమార్, జన విజ్ఞాన వేదిక జిల్లా కమిటీ సభ్యులు రఫీ, వెంకట్రావు, ఆర్.విప్లవకుమార్, వడ్డె రవికాంత్, ఒద్దుల రవిశేఖర్‌రెడ్డి, లఘుమారపు మురళీకష్ణ, పిల్లబోయిన వెంకటేశ్వర్లు, జన విజ్ఞాన వేదిక యూత్ నాయకులు లోకేష్, శేఖర్, షేక్ షారుక్ పాల్గొన్నారు.

వెలిగండ్లలో 88శాతం ఉత్తీర్ణత

వెలిగండ్ల : పదో తరగతి పరీక్షా ఫలితాల్లో వెలిగండ్ల మండలంలో 88 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. అయిదు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, ఒక కెజిబివి, కెవిఎన్ అండ్‌హెచ్‌ఎస్ ప్రయివేటు పాఠశాలలో మొత్తం 377 మంది విద్యార్థులు 10వ తరగతి పరీక్షలు రాశారు. అందులో 332 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. మొగుళ్ళూరు హైస్కూల్‌లో ఆవుల ప్రహల్లాదరెడ్డి, హరికృష్ణ 586 సాధించారు. వెలిగండ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 7 మంది విద్యార్థులు 550పైగా, 10 మంది విద్యార్థులు 500 లకుపైగా మార్కులు సాధించారు. మొగుళ్ళూరు హైస్కూల్‌లో 82 మందికి గానూ 75 మంది ఉత్తీర్ణ సాధించారు. ఇమ్మడిచెరువు హైస్కూల్‌లో 39మందికి 37 మంది ఉత్తీర్ణత సాధించారు. పందువ నాగులవరంలో 63 మందికి గానూ 55 మంది ఉత్తీర్ణత సాధించారు. కెఎఎం హైస్కూల్ గుడిపాటిపల్లి 24 మందికి 18 మంది, కస్తూరిబా పాఠశాలలో 34 మందికి 29 మంది, కెవిఎన్ అండ్ ఎల్‌హెచ్‌ఎస్ స్కూల్‌లో 10 మందికి 9 మంది ఉత్తీర్ణత సాధించారు. ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను ఎంఇఒ దాస్‌ప్రసాద్, ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు చింతం విజయభాస్కర్‌రెడ్డి, రాజాలా కొండారెడ్డి, ఎస్‌ఒ కొండమ్మ, ముత్తిరెడ్డి వెంకటరెడ్డి అభినందించారు.

సుస్మితకు అభినందనలు

సోమిశెట్టి సుస్మిత

ప్రజాశక్తి-ఒంగోలు

ఒంగోలు వెంకటేశ్వర కాలనీకి చెందిన సోమిశెట్టి సుస్మిత స్థానిక మాంటిస్సోరి స్కూల్ పదో తరగతి చదువుతోంది. సుస్మితా పదో తరగతి పరీక్ష ఫలితాల్లో 662 మార్కులు సాధించింది. ఈ సందర్భంగా సుస్మితను ఆమె కుటుంబ సభ్యులు, కాలనీ వాసులు అభినందించారు.

మల్లెల పరిమళ

దాచర్ల తేజస్విని

కామేపల్లి విద్యార్థుల ప్రభజనం

ప్రజాశక్తి- జరుగుమల్లి

పదో తరగతి పరీక్ష ఫలితాల్లో మండల పరిధిలోని కామేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని దాచర్ల తేజస్విని 576, మల్లెల పరిమళ 576 మార్కులు సాధించారు. పచ్చవ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన నేరెళ్ళ శ్రీరామ్ 571. హర్షిణి 571 మార్కులు సాధించారు. కె.బిట్రగుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన వి.వి.చరణ్ 561 మార్కులు సాధించారు. జరుగుమల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మల్లవరపు శ్రీపూర్ణ 548 మార్కులు సాధించారు. చిరికూరపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నూతలపాటి రాజశ్రీ 548 మార్కులు. కె.బిట్రగుంటలోని కెజిబివికి చెందిన షేక్ షహనాజ్ 544 మార్కులు సాధించారు. సహస్రా ఉన్నత పాఠశాలకు చెందిన వై.మానస 519 మార్కులు సాధించింది. ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను ఎంఇఒ బి. నాగేంద్ర వదన్ అభినందించారు.

సత్తా చాటిన కృష్ణవేణి విద్యార్థులు

యర్రగొండపాలెం : పదో తరగతి పరీక్షా ఫలితాల్లో కృష్ణవేణి ఉన్నత పాఠశాల విద్యార్థులు సత్తా చాటారు. మొత్తం 36 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 34 మందిఉత్తీర్ణులయ్యారు.కాకర్ల వెంకట శశి వదన 577. గోదేశి రాజ్యలక్ష్మి 567 మార్కులు సాధించారు. ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను పాఠశాల అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ ఎం. కృష్ణ, వైస్ ప్రిన్సిపల్ షరీఫ్, స్కూల్ ఇన్‌ఛార్జి రెహమాన్ అభినందించారు.

ప్రణీత్ రెడ్డిని అభినందిస్తున్న పాఠశాల యాజమాన్యం

‘గీతాంజలి’ విజయదుందుభి

ప్రజాశక్తి-పొదిలి

పదో తరగతి పరీక్ష ఫలితాల్లో గీతాంజలి ఉన్నత పాఠశాల విద్యార్థులు విజయదుందుభి మోగించారు.ఈ ఆర్. ప్రణీత్ రెడ్డి 593 మార్కులు సాధించాడు. ఉత్తమ మార్కులు సాధించిన ప్రణీత్ రెడ్డిని పాఠశాల కరస్పాండెంట్ కసిరెడ్డి భాగ్యలక్ష్మి, ఉపాధ్యాయులు అభినందించారు.

అల్ఫా విద్యార్థుల ప్రతిభ

పదోతరగతి పరీక్ష ఫలితాల్లో ఆల్ఫా ఉన్నత పాఠశాల విద్యార్థులు తమ ప్రతిభను చాటరు. హేమ శ్రీ 590 మార్కులు, నేహా రెడ్డి 586, హేమంత్ సాయి 585 మార్కులు సాధించారు. ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులు పాఠశాల కరస్పాండెంట్ మాలకొండా రెడ్డి, ప్రిన్సిపల్ రాజశేఖర్, ఉపాధ్యాయులు అభినందించారు.

సెయింట్‌ఆన్స్ విద్యార్థి సత్తా

పదో తరగతి పరీక్ష ఫలితాల్లో సెయింట్ ఆన్స్ ఉన్నత పాఠశాల విద్యార్థిని గుంటూరి సూజిత 585 మార్కులు సాధించింది. ఉత్తమ మార్కులు సాధించిన పూజితను కరస్పాండెంట్ నారాయణ, ఉపాధ్యాయులు తదితరులు అభినందించారు.

‘సాయి’ విద్యార్థికి ఉత్తమ మార్కులు

పదో తరగతి పరీక్ష ఫలితాల్లో శ్రీ సాయి ఉన్నత పాఠశాల విద్యార్థి రావిపాటి తరుణ్ బాబు 560 మార్కులు సాధించాడు. ఈ సందర్భంగా తరుణ్ బాబును పాఠశాల కరస్పాండెంట్ భరత్, ఉపాధ్యాయులు తదితరులు అభినందించారు.

మాంటిస్సోరి విద్యార్థుల ప్రభజనం

పదోతరగతి పరీక్ష ఫలితాల్లో మాంటిస్సోరి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ విద్యార్థిని కారంశెట్టి తేజస్విని 588 మార్కులు సాధించింది. ఈ సందర్భంగా తేజస్విని పాఠశాల యాజమాన్యం శ్రీనివాసులు,ఉపాధ్యాయులు అభినందించారు.

ఆక్స్‌ఫర్స్ విద్యార్థుల ప్రతిభ

పదో తరగతి పరీక్ష ఫలితాల్లో ఆక్స్‌ఫర్డ్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు. దుగ్గెంపూడి జగన్నాథ రెడ్డి 587, ఎన్. వర్షిత రెడ్డి 586 మార్కులు, ఎం విష్ణు వర్ధన్ 585 మార్కులు సాధించారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను పాఠశాల యాజ మాన్యం, ఉపాధ్యాయులు అభినందించారు.

నారాయణ విద్యార్థుల జయభేరి

ప్రజాశక్తి-కనిగిరి

పదో తరగతి పరీక్ష ఫలితాల్లో స్థానిక నారాయణ విద్యాసంస్థల విద్యార్థులు సత్తాచాటినట్లు పాఠశాల ఆర్ఐ విజయలక్ష్మి తెలియజేశారు. గర్రె భవ్యాంజని 596 మార్కులు సాధించినట్లు తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపల్ వెంకటేశ్వర్లు, అకాడమిక్ డీన్ అన్వేష్ అభినందించారు.

ఆల్ఫా విద్యార్థుల ప్రతిభ

పదో తరగతి పరీక్ష ఫలితాల్లో స్థానిక ఆల్ఫా ఒలంపియాడ్ స్కూల్ విద్యార్థులు ప్రతిభను చాటినట్లు పాఠశాల చైర్మన్ జిజమాలకొండారెడ్డి తెలియజేశారు. ఎన్. వీణ 594, ఆహ్లాదిని 588 మార్కులు సాధించినట్లు ఆయన తెలిపారు.

ఆదర్శవిద్యార్థుల విజయ కేతనం

పదో తరగతి పరీక్ష ఫలితాల్లో ఆదర్శపాఠశాల విద్యార్థులు విజయకేతనం ఎగురవేసినట్లు పాఠశాల ప్రిన్సిపల్ వివి.రమణయ్య తెలియజేశారు..మణికంఠ 582, పవన్‌కుమార్‌రెడ్డి 579, మనోహర్‌రెడ్డి 576, వెంకట దివ్యలక్ష్మి 576, సిద్దార్థ 565 మార్కులు సాధించినట్లు తెలిపారు.

గోమతి స్కూల్ విద్యార్థుల సత్తా

పదో తరగతి పరీక్షా ఫలితాల్లో గోమతి హైస్కూల్ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించినట్లు పాఠశాల అధినేత బాలు ప్రసాద్‌రెడ్డి తెలిపారు. పూజిత 585 మార్కులు సాధించినట్లు తెలిపాడు.

నియోజక వర్గంలో అభివృద్ధి పనులకు

రూ. 97.70 లక్షలు మంజూరు : మంత్రి

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెం నియోజకవర్గానిక ఎమ్మెల్యే కోటా కింద మంజూరైన రూ. కోటి నిధులలో వివిధ అభివృద్ధి పనులకు గాను రూ. 97.70 లక్షలు మంజూరు చేసినట్లు రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ తెలిపారు. త్రిపురాంతకం మండల పరిధిలోని సోమేపల్లిలో సీసీ రోడ్డు నిర్మాణానికి రూ. 2.50 లక్షలు, పుల్లలచెరువు మండలం నాయుడుపాలెం ఎస్సి కాలనీలో గ్రావెల్ రోడ్డు నిర్మాణానికి రూ. 4 లక్షలు, దోర్నాల మండలం జమ్మిదోర్నాలలో సిసి రోడ్డు నిర్మాణానికి రూ. 5 లక్షలు, పుల్లలచెరువులో అంతర్గత సిసి రోడ్డు నిర్మాణానికి రూ. 5 లక్షలు, త్రిపురాంతకంలో అంతర్గత సిసి రోడ్డు నిర్మాణానికి రూ. 5 లక్షలు, యర్రగొండపాలెం మండలం గంగపాలెంలో అంతర్గత సిసి రోడ్డు నిర్మాణానికి రూ. 5 లక్షలు, పెద్దారవీడు మండలం రేగుమానుపల్లిలో గ్రావెల్ రోడ్డు నిర్మాణానికి రూ. 5 లక్షలు, త్రిపురాంతకం మండలంలో బోర్ల నిర్మాణానికి రూ. 5 లక్షలు, పుల్లలచెరువు మండలం వెంకటరెడ్డిపల్లిలో డీప్‌బోరు నిర్మాణానికి రూ. 3 లక్షలు, పుల్లలచెరువు మండలం మర్రివేములలో డీప్‌బోరు నిర్మాణానికి రూ. 2 లక్షలు, యర్రగొండపాలెం మండలంలోని అమాను గుడిపాడు ఎస్సిపాలెంలో మంచినీటి స్కీం మరమ్మతులకు రూ. 5 లక్షలు, దోర్నాల మండలం రామచంద్రకోటలో డీప్‌బోరు నిర్మాణానికి రూ. 3.9 లక్షలు, పుల్లలచెరువు మండలం చిన్న పిఆర్‌సి తాండాలో సింగింల్ ఫేజ్ మంచినీటి బోరు నిర్మాణానికి రూ. 3 లక్షలు, యర్రగొండపాలెం మండలంలోని గంగపాలెంలో బోరు నిర్మాణానికి రూ. 3 లక్షలు, అయ్యంబొట్లపల్లిలో మంచినీటి పథకం మరమ్మతులకు రూ. 2.50 లక్షలు, ఇందిరా నగర్‌లో డీప్‌బోరు నిర్మాణానికి రూ. 3.30 లక్షలు, నరసాయిపాలెంలో డీప్‌బోరు నిర్మాణానికి రూ. 3.30 లక్షలు, పుల్లలచెరువు మండలం తెల్లగట్లలో పైపులైన్ నిర్మాణానికి రూ.2 లక్షలు, చెన్నంపల్లిలో బోర్‌వెల్ స్కీం నిర్మాణానికి రూ. 4.40 లక్షలు, సికొత్తపల్లిలో డీప్‌బోరు పైపులైన్ నిర్మాణానికి రూ. 4.50 లక్షలు, దోర్నాల మండలం చిన్న దోర్నాలలో ఎస్సిపాలెంలో బోర్‌వెల్ నిర్మాణానికి రూ. 3.50 లక్షలు, కటకానిపల్లిలో బోర్‌వెల్ నిర్మాణానికి రూ. 4.20 లక్షలు, దోర్నాల మండలం చిన్నగుడిపాడులో బోర్‌వెల్ నిర్మాణానికి రూ. 3.50 లక్షలు, పెద్దారవీడు మండలం చాట్లమడ అగ్రహారం బోర్‌వెల్ స్కీం నిర్మాణానికి రూ. 4.50 లక్షలు, పెద్దారవీడులో మంచినీటి పథకం కోసం రూ. 4 లక్షలు, త్రిపురాంతకం మండలం ఎండూరివారిపాలెంలో బోర్‌వెల్ నిర్మాణానికి రూ. 5 లక్షలు కలిపి మొత్తం నియోజకవర్గంలో 25 గ్రామాల్లో రోడ్లు, మంచినీటి పథకాలు ఏర్పాటుకు గాను రూ. 97.70 లక్షలు మంజూరు చేసినట్లు ఆయన తెలిపారు. పనులు యుద్ధ ప్రాతిపదిన పూర్తి చేయాలని మంత్రి సురేష్ అధికారులను ఆదేశించారు.

పిసిపల్లి విద్యార్థుల ప్రతిభ

పిసిపల్లి : పదో తరగతి పరీక్షా ఫలితాల్లో జడ్‌పిహెచ్ఎస్ నేరేడుపల్లికి చెందిన ఎం.స్పందన 581 మార్కులు సాధించింది. మొత్తం 29 మంది పరీక్షలకు హాజరు కాగా అందరూ ఉత్తీర్ణత సాధించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎం.రవీంద్ర తెలిపారు. పెదఅలవలపాడు పాఠశాలకు చెందిన కె.ఉదయిని 562, పెదఇర్లపాడు పాఠశాలకు చెందిన లింగాలదినెన యశశ్వనిరెడ్డి 557 మార్కులు సాధించారు. పిసిపల్లి జడ్‌పిహైస్కూల్‌లో 71 మంది పరీక్షలు రాయగా 59 మంది ఉత్తీర్ణత సాధించారు. గడ్డం సాయిచరణ్ 553 మార్కులు సాధించాడు. గుంటుపల్లి పాఠశాలలో 69 మంది పరీక్షకు హాజరు కాగా 62 మంది ఉత్తీర్ణత సాధించాడు. మన్నం విష్ణు 547 మార్కులు సాధించాడు. మురుగుమ్మి పాఠశాలలో 10 మంది పరీక్షలు రాయగా 7 మంది ఉత్తీర్ణత సాధించారు. ఎం.వెంకటరమ్య 439 మార్కులు సాధించింది. మండలంలోని కెజిబివిలో మొత్తం 37 మంది పరీక్షలకు హాజరు కాగా 36 మంది ఉత్తీర్ణత సాధించారు. కె.హరిత 520 మార్కులు సాధించింది.

వైజయంతికి 572 మార్కులు

పొన్నలూరు : పదో తరగతి పరీక్షల్లో పొన్నలూరు హైస్కూల్‌కు చెందిన పాలడుగు వైజయంతి 572 మార్కులు సాధించి మండల స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచింది. ఈ సందర్భంగా వైజయంతిని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకటరావు, ఉపాధ్యాయులు సన్మానించారు.

సిఎస్‌పురం విద్యార్థుల హవా

సిఎస్.పురం : 10వ తరగతి పరీక్షా ఫలితాల్లో విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబరిచారు. మొత్తం 341మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 214మంది ఉత్తీర్ణత సాధించారు. సిఎస్.పురం జడ్‌పిహెచ్ఎస్‌కు చెందిన బండి పూజిత 577మార్కులతో మండలంలో ప్రథమ స్థానంలో నిలిచింది. నాగులవరం జడ్‌పిహెచ్ఎస్ విద్యార్థినిక వెంకటభానుశ్రీ 564 సాధించి ద్వితీయ స్థానంలో నిలిచింది. సిఎస్.పురం జడ్‌పిహెచ్ఎస్ విద్యార్థిని ప్రసన్న 563 మార్కులతో తృతీయ స్థానంలో నిలిచింది. ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు అభినందించారు.

'స్పందన' విద్యార్థుల విజయభేరి

గిద్దలూరు రూరల్ : పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో రాచర్లలోని స్పందన స్కూల్ విద్యార్థులు విజయభేరి మోగించారు. జి.రేణుక 575 ,ఎస్‌కె. మహిరా 571, రక్షిత , మనోజ్ కుమార్ 557, ప్రసన్న 555, శ్రావణి 551 మార్కులు సాధించారు. ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు పాఠశాల ప్రధానోపా ధ్యాయుడు, ఉపాధ్యాయులు అభినందించారు.

పెద్దదోర్నాల విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - పెద్దదోర్నాల

పదో తరగతి పరీక్ష ఫలితాల్లో ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థిని చిట్టేల స్నేహలత 566 మార్కులు సాధించింది.రవీంద్ర ఉన్నత పాఠశాలకు చెందిన కొప్పుల నాగలక్ష్మి 565 మార్కులు సాధించింది. పెద్దబొమ్మలాపురం ఉన్నత పాఠశాలలో 14 మంది, దోర్నాల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 117 మంది, కేజీబీవీ పాఠశాలలో 19 మంది, గురుకుల బాలికల పాఠశాలలో 12 మంది, గురుకుల బాలుర పాఠశాలలో 24 మంది, యోగో చెర్లోపల్లిలో ముగ్గురు, రామచంద్రకోటలో 19 మంది, మలికార్జునపురం మోడల్ స్కూల్‌లో 57 మంది, రవీంద్ర హైస్కూల్‌లో 50 మంది, ఇండియన్ హైస్కూల్‌లో 30 మంది కలిపి మొత్తం 631 మంది విద్యార్థులకు గాను 345 మంది ఉత్తీర్ణత సాధించారు. మండలంలో 55 శాతం ఉత్తీర్ణత నమోదైనట్లు ఎంఇఒ మస్తాన్ నాయక్ తెలిపారు.

నలంద విద్యార్థుల సత్తా

ప్రజాశక్తి -యర్రగొండపాలెం

పదవ తరగతి పరీక్ష ఫలితాలలో స్థానిక నలంద ఉన్నత పాఠశాల విద్యార్థులు సత్తా చాటారు. ఎన్ మౌనిక 587 మార్కులు సాధించింది. సాయిశ్రీ 580, మహిత 570 మార్కులు సాధించారు. అత్యధిక మార్కులు సాధిం చిన విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ పద్మజ ఓబుల్‌రెడ్డి, డైరెక్టర్ రామకష్ణారెడ్డి, ఉపాధ్యాయులు అభినందించారు.

శాతవాహన విద్యార్థుల విజయభేరి

ప్రజాశక్తి- టంగుటూరు

రిషియశ్రీని అభినందిస్తున్న మాజీ ఎమ్మెల్యే పోతుల

10వ తరగతి పరీక్షా ఫలితాలలో టంగుటూరు లోని శ్రీ చైతన్య, శరత్ శాతవాహన విద్యార్థులు విజయభేరి మోగించారు. శ్రీ చైతన్య హై స్కూల్ విద్యార్థిని బెజవాడ పూజిత 588 మార్కులతో మండలంలో ప్రథమ స్థానంలో నిలిచింది. శరత్ శాతవాహన హైస్కూల్ విద్యార్థిని షేక్ రిషియశ్రీ 588 మార్కులు సాధిం చింది. ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను శ్రీ చైతన్య, శాతవాహన యాజమాన్యం రమణ, వెంకాయమ్మ, రాజసింహ, రావూరి సతీష్ బాబు, రావూరి కల్పన, హెచ్ఎం కసుకుర్తి శ్రీధర్, మాజీ ఎమ్మెల్యే పోతుల రామారావు, రిషియశ్రీ అభినందనలు తెలియ జేశారు. మండలంలోని మర్లపాడు జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థిని షేక్ మనీషా బేగం 570 మార్కులు సాధించింది.

చైతన్య పాఠశాల విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

పదో తరగతి ఫలితాల్లో చైతన్య ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభను చాటారు. మొత్తం 39 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 38 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. జి మౌలిక 582, చైతన్య రెడ్డి 574. యోగానంద్ 573 మార్కులు సాధించారు. ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ లక్ష్మి ఈశ్వరి,ఉపాధ్యాయులు అభినందించారు.

మధుసూదనరావుకు ఎమ్మెల్యే నివాళి

ప్రజాశక్తి-కొండపి

అంత్యక్రియల్లో ఎమ్మెల్యే స్వామి

మండల పరిధిలోని చోడవరం గ్రామానికి చెందిన టిడిపి నాయ కుడు, మాజీ వైస్ఎంపిపి, టిడిపి వాణిజ్య విభాగం రాష్ట్ర కార్యదర్శి రావిపాటి మధు సూదన రావు(58) గురువారం రాత్రి గుండెపోటుతో మృతి చెందిన విషయం తెలిసింది. ఆయన అంత్య క్రియలు శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్యెల్యే డోలాశ్రీబాలవీరాంజనేయ స్వామి, టిడిపి రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి దామచర్ల సత్య పాల్గొని మధు సూదనరావుకు నివాళు లర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో టిడిపి ఒంగోలు పార్లమెంట్ ఉపాధ్యక్షుడు జి. రామయ్య, నాయకులు నన్నూరి సుబ్బరామయ్య, బత్తుల నారాయణ స్వామి, నరసారెడ్డి, తిప్పారెడ్డి కృష్ణారెడ్డి, రామ్మూనాయుడు, మురళి, చింతల వెంకటరావు పాల్గొన్నారు.

చెన్నారెడ్డిపల్లి విద్యార్థిని ప్రతిభ

ప్రజాశక్తి-తర్లుపాడు

కుందురు మాధవీలత

10వ తరగతి పరీక్షా ఫలితాల్లో మండల పరిధిలోని చెన్నారెడ్డిపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని కుందూరు మాధవీ లత 554 మార్కులతో మండలంలో ప్రథమ స్థానంలో నిలిచింది. తర్లుపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 88 మంది పరీక్షలకు హాజరుకాగా 43 మంది ఉత్తీర్ణత సాధిం చారు. చెన్నారెడ్డిపల్లె ఉన్నత పాఠశాలలో 25 మంది పరీక్షలు రాయగా 13 మంది ఉత్తీర్ణత సాధించారు. మీర్జా పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 47 మంది పరీక్షలు రాయగా 34 మంది ఉత్తీర్ణులయ్యారు. తుమ్మలచెరువు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 62 మందికి గాను 26 మంది మంది ఉత్తీర్ణులయ్యారు. కలుజువ్వలపాడు కెజిబివి పాఠశాలలో 32 మంది విద్యార్థినులకు గాను 31 మంది ఉత్తీర్ణుల య్యారు. కలుజువ్వలపాడు పాఠశాలలో 54 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 33 మంది ఉత్తీర్ణులయ్యారు. పోతలపాడు హైస్కూల్‌లో 46 మంది పరీక్షలు రాయగా 24 మంది ఉత్తీర్ణులయ్యారు. తాడివారిపల్లి పాఠశాలలో 34 మంది పరీక్షలు రాయగా 14 మంది ఉత్తీర్ణులయ్యారు. తర్లుపాడులో హైస్కూల్‌లో 14 మంది పరీక్షలు రాయగా 7 మంది ఉత్తీర్ణులయ్యారు.

చీమకుర్తి విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-చీమకుర్తి

రఫియా

పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో బండ్లమూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు మద్దిసాయి 565, వినయ్ 564 మార్కులు సాధించారు. దేవరపాలెం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల విదార్థిని తిరివల్లిక 564, రవీంద్రబాబు 561 మార్కులు సాధించారు. గోనుగుంట జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని కావ్యలక్ష్మి 550, సునీత 543 మార్కులు సాధించారు. ఆర్ఎల్‌పురం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని హేమలత 475, ఫణీంద్ర బాబు 439 మార్కులు సాధించారు.ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థి నరేష్ 554, గంగాభవాని 553 మార్కులు సాధించారు. శ్రీచైతన్య టెక్నో పాఠశాల విద్యార్థిని రఫియా 593 మార్కులు సాధించింది.

మర్రిపూడిలో 62 శాతం ఉత్తీర్ణత

ప్రజాశక్తి మర్రిపూడి

పదో తరగతి పరీక్షల్లో 62 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఇఒ వివి.రంగయ్య తెలిపారు. మొత్తం 357 మందికి గానూ 220 మంది ఉత్తీర్ణత సాధించినట్లు ఆయన తెలిపారు. మర్రిపూడి జడ్‌పిహెచ్ఎస్ విద్యార్థిని ఆవుల వెంకట సుజాత 536 మార్కులు, తంగెళ్ళ జడ్‌పిహెచ్ఎస్ విద్యార్థిని డి. జయలక్ష్మి 523, కాకర్ల జడ్‌పిహెచ్ఎస్ విద్యార్థిని చీమల లావణ్య 519 మార్కులు సాధించినట్లు ఎంఇఒ తెలిపారు.

ఆవుల వెంకట సుజాత

పదిలో 'పంగులూరు' విద్యార్థుల ఉత్తమ ఫలితాలు

ప్రజాశక్తి-పంగులూరు

2023వ సంవత్సరం 10వ తరగతి ఫలితాల్లో, పంగులూరు మండలానికి చెందిన విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించారు. మండలంలో ఉన్న ఆరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, విద్యార్థులు మంచి ఫలితాలు సాధించారు. చందలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన గొట్టిపాటి సృజన 591 మార్కులు సాధించి, మండల స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచింది. పంగులూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన వడ్లమూడి నాగస్వాతి 584 మార్కులు సాధించి, మండల స్థాయిలో ద్వితీయ స్థానంలో నిలువుగా, బూదవాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన రావూరి మనస్విని 583 మార్కులు సాధించి తృతీయ స్థానంలో నిలిచింది. చందలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 125 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా, అందులో117 మంది విద్యార్థులు ఉత్తీర్ణులు కాగా 8 మంది ఫెయిలయ్యారు. ఇదే పాఠశాలకు చెందిన కట్ట దివ్యసాహితి 581 మార్కులు సాధించగా, పాలపర్తి సురేంద్ర 578 మార్కులు సాధించాడు. పాఠశాలలో ఉత్తీర్ణత శాతం 93.6గా ఉందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుమ్మా శ్రీనివాసరావు తెలిపారు.

గొట్టిపాటి సృజన

వడ్లమూడి నాగస్వాతి

రావూరి మనస్విని

పంగులూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 64 మంది విద్యార్థులు పరీక్ష రాయగా, 12 మంది ఫెయిలయ్యారు. 52 మంది ఉత్తీర్ణులయ్యారు. 15 మంది విద్యార్థులు 500 పైగా మార్కులు సాధించగా, గణితంలో ముగ్గురు విద్యార్థులు నూటికి నూరు మార్కులు సాధించారు. ఇంగ్లీష్ మీడియంలో 33 మంది విద్యార్థులు ఉండగా అందరూ పాసయ్యారు. బూదవాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 62 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా, 8 మంది ఫెయిలయ్యారు. 11 మందికి 520 పైగా మార్కులు వచ్చినట్లు ప్రధానోపాధ్యాయులు అనిత తెలిపారు. అలవలపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 25 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా, షేక్ షామరిన్‌కు 535 మార్కులు వచ్చాయి. ఆరుగురు విద్యార్థులు ఫెయిల్ అవ్వగా, 500కు మించి నలుగురు విద్యార్థులు సాధించారు. కొండమంజులూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 82 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా పిన్నిబోయిన యోగప్రియకు 527 మార్కులు వచ్చాయి. 17 మంది ఫెయిలయ్యారు. 65 మంది పాసయ్యారు. ఎనిమిది మంది విద్యార్థులకు 500 పైగా మార్కులు వచ్చినట్టు ప్రధానోపాధ్యాయుడు వీరాంజనేయులు తెలిపారు. ముప్పవరం కమిటీ పాఠశాలలో 71 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా, నాయుడు మానసకు 532 మార్కులు వచ్చాయి. ఆరుగురు ఫెయిలయ్యారు. 65 మంది విద్యార్థులు పాసయ్యారు.

ప్రతిభ చాటిన విద్యార్థులు

ప్రజాశక్తి-సంతమాగులూరు

పదో తరగతి పరీక్షా ఫలితాలలో మండలంలోని ప్రభుత్వ హైస్కూల్ విద్యార్థులు 77 శాతం ఉత్తీర్ణత సాధించి తమ సత్తాను చాటుకున్నారని మండల విద్యాశాఖాధికారి వేమవరపు కోటేశ్వరరావు తెలిపారు. శనివారం విడుదల చేసిన పదో తరగతి ఫలితాలలో ఏల్చూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థిని చలువాది నవ్య లక్ష్మి 589 మార్కులు సాధించి మండలంలో మొదటి స్థానంలో నిలిచిందన్నారు. అలాగే మక్కెనవారిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదివిన షేక్ హసీనా బేగం 584 మార్కులు సాధించి మండలంలో రెండో స్థానంలో నిలిచిందన్నారు. అలాగే ప్రైవేటు పాఠశాల అయిన సంతమాగులూరు బాలాజీ హైస్కూల్‌కు చెందిన విద్యార్థి 581 మార్కులు సాధించి మండలంలో మూడో స్థానంలో నిలిచారన్నారు. మండలంలో తొమ్మిది ప్రభుత్వ హైస్కూల్స్, రెండు ప్రైవేటు పాఠశాలలు ఉన్నాయన్నారు. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో అన్ని సౌకర్యాలతో పాటు, ఉపాధ్యాయులు మంచి విద్యను విద్యార్థులకు అందిస్తున్నట్లు తెలిపారు. మొదటి, రెండో స్థానాల్లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థినులను ఎంఈఓ వేమవరపు కోటేశ్వరరావు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు దారా బాలయ్య, మంచు అర్జున్, ఉపాధ్యాయులు, ఆయా గ్రామాల ప్రజలు అభినందించారు.

ప్రతిభ చూపిన విద్యార్థినులు

సత్తా చాటిన కేజీఎం హైస్కూల్ విద్యార్థిని

ప్రజాశక్తి-చీరాల

పదో తరగతి పబ్లిక్ పరీక్షల ఫలితాలు రాష్ట్ర వ్యాప్తంగా శనివారం విడుదలయ్యాయి. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా చీరాల కేజీఎం బాలికోన్నత పాఠశాల సత్తా చాటింది. పాఠశాలకు చెందిన భావన 584 మార్కులు సొంతం చేసుకొని మండల స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచింది. అదేవిధంగా ఈపురుపాలెం జడ్పీ బాలికల హైస్కూల్ 583 మార్కులతో రెండో స్థానంలో, 577 మార్కులతో ఏపీ మోడల్ మూడో స్థానంలో నిలిచాయి. కేజీఎం బాలిక ఉన్నత పాఠశాల అత్యధికంగా 71.43 శాతం పాస్ పర్సెంట్‌తో నిలవగా మిగిలిన పాఠశాలలో తర్వాత స్థానాలలో ఉన్నాయి. శనివారం సాయంత్రం తేజం బాలిక ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మొదట మూడు స్థానాలలో నిలిచిన భావన, హర్షిణి, జానకి విద్యార్థులను ప్రధానోపాధ్యాయులు కృష్ణమోహన్, ఉపాధ్యాయులు జె చంద్రబాబు, వెంకటేశ్వరబాబు, ప్రభాకర్‌రావు అభినందించారు.

ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులతో కేజీఎం హైస్కూల్ అధ్యాపకులు

'పది'లో డ్రీమ్జ్, యూనివర్సల్ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-ఇంకొల్లు రూరల్

పదో తరగతి పరీక్షా ఫలితాల్లో ఇంకొల్లు మండలం పూసపాడు డ్రీమ్జ్, యూనివర్సల్ హైస్కూలు విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. 594 మార్కులు జాగర్లమూడి పావనిశ్రీ, 593 మార్కులు కె సాయి హిమజ, 591 మార్కులు బి యెహోషువా, 590 మార్కులు బి సాయి శ్రీజ, 588 మార్కులు డి హన్సికా, 586 మార్కులు జాగర్లమూడి మన్విత, 585 మార్కులు కె మారుతి సాధించి ముందంజలో ఉన్నారు. 580 మార్కులకు పైగా 15 మంది, 570 మార్కులకు పైగా 36 మంది, 560 మార్కులకు పైగా 59 మంది, 550 మార్కులకుపైగా 74 మంది, 500 మార్కులకు పైగా 122 మంది విద్యార్థులు మార్కులు సాధించారు. ఈ సందర్భంగా విద్యాసంస్థల అధినేత పేర్ని రాధాకృష్ణమూర్తి, కరస్పాండెంట్ పేర్ని సతీష్ చంద్రలు విద్యార్థులను అభినందించారు.



ఆదర్శ విద్యార్థులను అభినందిస్తున్న విజయభాస్కర్

ఆదర్శ విద్యార్థుల విజయభేరి

ఇంకొల్లు ఆదర్శ విద్యార్థులు నూరు శాతం ఉత్తీర్ణత సాధించి ముందంజలో నిలిచారు. 589 మార్కు లతో బి మేఘన, కె లక్ష్మీసౌమ్య అగ్రస్థానంలో నిలిచారు. 588 మార్కులతో మైటీ జాన్సన్ ద్వితీయ స్థానంలో నిలిచింది. 586 మార్కులు సాధించి ఆర్ గీతామాధురి, ఆశిష్ మెహరా తృతీయ స్థానంలో నిలిచారు. 580కి పైగా 8 మంది, 550 మార్కులకు పైగా 34 మంది, 500 మార్కులకు పైగా 42 మంది సాధించారన్నారు. హాజరైన 59 మందిలో 100కి 100 మార్కులు తెలుగులో ఆరుగురు, గణితంలో 22 మంది, సోషల్‌లో నలుగురు సాధించినట్లు కరస్పాండెంట్ తోటకూర విజయభాస్కర్ వివరించారు.

ఎంఆర్ఆర్ విద్యార్థుల హవా

ఇంకొల్లు ఎంఆర్ఆర్ ప్రకాశం హైస్కూలు విద్యార్థులు హవా చాటారు. ఎం కృష్ణ భవాని 580, టి సిరివల్లి 571, జి సాయి సందీప్ 566 మార్కులు సాధించారు. 42 మంది విద్యార్థుల్లో 21 మంది 500కిపైగా మార్కులు సాధించారు.

ప్రభుత్వ పాఠశాలల్లో పావులూరు హైస్కూలు ముందంజ

పదో తరగతి పరీక్షా ఫలితాల్లో ఇంకొల్లు మండలం పావులూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి కంచర్ల స్వాతి 579 మార్కులు సాధించి అగ్రగామిలో నిలిచారు. దుద్దుకూరు ఆచార్య రంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి పి ప్రేమలత 572 మార్కులు సాధించింది. ఇంకొల్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి పఠాన్ హునీరా 558 మార్కులు సాధించింది. ఎయిడెడ్ పాఠశాలల విభాగాల్లో ఇడుపులపాడు విద్యా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి కె జయలక్ష్మి 539 మార్కులు సాధించి అగ్రస్థానంలో నిలిచింది. గంగవరం వలేటి కృష్ణయ్య ఉన్నత పాఠశాల విద్యార్థిని ఎం సంజన 537 మార్కులు సాధించింది. ఇంకొల్లు ఎన్ఆర్అండ్‌విఎస్ఆర్ బాలికోన్నత పాఠశాల విద్యార్థిని పి మాధురి 522 మార్కులు, పూసపాడు ఎస్‌కెపివిఎస్ ఉన్నత పాఠశాల విద్యార్థిని పి సారిక 477 మార్కులు సాధించింది.

యూనివర్సల్ విద్యార్థులు

సమ్మర్ క్యాంపులో పాల్గొన్న రోటరీ సభ్యులు

విద్యార్థులు సామాజిక దృక్పథం అలవరచుకోవాలి

ప్రజాశక్తి-అద్దంకి

విద్యార్థులు విద్యతో పాటు, సేవ, సామాజిక దృక్పథం అలవరచుకొని బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగాలని పలువురు ఉద్బోధించారు. అద్దంకి ఎన్టీఆర్ కాలేజీలో జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో హైస్కూల్ విద్యార్థులకు నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన తరగతుల కార్యక్రమానికి ఆ సంస్థ ఆహ్వానంపై రోటరీ క్లబ్ ఆఫ్ సింగరకొండ అధ్యక్ష కార్యదర్శులు, సభ్యులు హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులనుద్దేశించి రోటరీ అధ్యక్షులు సందిరెడ్డి శ్రీనివాసరావు, సభ్యులు నర్రా శ్రీలక్ష్మి, జాగర్లమూడి శివకుమారి, అద్దంకి లెవిప్రసాద్, షేక్ మొహమ్మద్ రఫీ, చప్పిడి వీరయ్య, మన్నం త్రిమూర్తులు ఉపన్యసించారు. విద్యార్థులు జెవివి నిర్వహిస్తున్న వేసవి శిక్షణను వినియోగించుకోవాలని కోరారు.

సాయి స్కూల్ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-చీరాల

రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన పదో తరగతి ఫలితాల్లో సాయి స్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబరిచినట్లు స్కూల్ డైరెక్టర్ ఎన్ పద్మజ ప్రధానోపాధ్యాయులు ఏ వెంకట్రావు తెలిపారు. తమ స్కూల్ విద్యార్థి గండి హార్దిక్ దుర్గా మణికంఠ 578 మార్కులతో ఉత్తీర్ణత సాధించగా 500కు పైగా మార్కులు 15 మంది సాధించినట్లు వెల్లడించారు.

మణికంఠ

అనుజ్ఞ హైస్కూల్ హవా

ప్రజాశక్తి-వేటపాలెం

పదో తరగతి ఫలితాలలో శ్రీ అనుజ్ఞ హైస్కూల్ ముందు వరుసలో నిలిచింది. పి హేమశ్రీ 583 మార్కులతో హైస్కూల్ ఫస్ట్ సాధించింది. 18 మంది విద్యార్థులకు గాను 17 మంది విద్యార్థులు పాస్ అయ్యారు. మదర్ థెరిసా ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ కొత్తపేటలో 13 మంది విద్యార్థులకు గాను 9 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించి 69 శాతం ఫలితాలు సాధించారు. కే అనూష 553 మార్కులతో పాఠశాల మొదటి స్థానం సాధించింది. బిబిహెచ్ జూనియర్ కాలేజీ 73 మంది విద్యార్థులకు గాను 32 మంది విద్యార్థులు ఉత్తీర్ణులై 44 శాతంలో నిలిచింది. భరత్ కుమార్ 535 మార్కులతో స్కూల్ ఫస్ట్ వచ్చాడు. నారాయణ ఇంగ్లీష్ మీడియం స్కూల్ 39 మంది విద్యార్థులకు గాను 38 మంది విద్యార్థులు పాస్ అయ్యారు. మొత్తంగా 97 శాతం సాధించి పి శ్రీదివ్య 564 మార్కులతో స్కూల్ ప్రథమ స్థానంలో నిలిచింది. మండలం మొత్తంగా చూస్తే 291 మంది బాలికలు, 45 మంది బాలురు కలిపి 697 మంది పరీక్షకు హాజరవ్వగా 448 మంది ఉత్తీర్ణత సాధించారు. బాలికలు 66 శాతంగానూ బాలురు 64 శాతంగానూ నమోదయ్యారు.

పి హేమశ్రీ

8 నుంచి గ్రంథాలయ వేసవి శిక్షణ శిబిరాలు

ప్రజాశక్తి-కర్లపాలెం

కర్లపాలెం మండలం గ్రంథాలయంలో ఈ నెల 8వ తేదీ నుంచి జూన్ 11వ తేదీ వరకు గ్రంథాలయ వేసవి శిక్షణ శిబిరాలు నిర్వహిస్తునట్లు గ్రంథాలయ అధికారి టివి రమణమ్మ తెలిపారు. శనివారం కర్లపాలెం గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రతిరోజూ ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు కథలు వినడం, పుస్తకాలు చదవడం, చదివిన పుస్తకాలపై సమీక్ష, పెయింటింగ్, డాన్స్, స్పోకెన్ ఇంగ్లీష్, డ్రాయింగ్, ఆటలు, పేపర్ క్రాఫ్ట్‌పై శిక్షణ ఉంటుందని తెలిపారు. మండలంలోని విద్యార్థులు ఈ అవకాశాన్ని సదివినియోగం చేసుకోవాలని కోరారు.

'కిజిజి' విద్యార్థికి అత్యధిక మార్కులు

ప్రజాశక్తి-దరిశి

దరిశి చరిత్రలో మొట్టమొదటిసారి పదో తరగతి పరీక్ష ఫలితాలలో దరిశి కిజిజి పాఠశాల విద్యార్థి ఓరుగంటి అజయ్ జస్వంత్‌కుమార్ 597 మార్కులు సాధించారు. దరిశికి చెందిన ఓరుగంటి మధు, అంజలి కుమారుడు జస్వంత్‌కుమార్‌ను డిఇఒ రమేష్‌తో పాటు పాఠశాల ప్రిన్సిపల్ రమణారెడ్డి, ఉపాధ్యాయులు అభినందించారు.

పలు పాఠశాలలలో విద్యార్థులకు అభినందన

గౌతమి గ్రామర్ స్కూల్‌లో షేక్ హబీబా సుల్తానా 590 మార్కులు, మద్దాలి ప్రియ అస్మిత 586 మార్కులు సాధించినట్లు కరస్పాండెంట్ రాజశేఖరరెడ్డి వెల్లడించారు. మోడల్ స్కూల్‌లో నూతలపాటి సౌదంబిక 581, మొగిలిపాలెపు సంతోష్ 576 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపల్ హసీనా భాను తెలిపారు. ప్రశాంతి హైస్కూల్‌లో కావ్యశ్రీ 573 మార్కులు, నాగూర్‌వలి 570 మార్కులు సాధించినట్లు కరస్పాండెంట్ ఎస్.వెంకటేశ్వర్లు వెల్లడించారు.

ఉచితంగా కంటి వైద్యపరీక్షలు

ప్రజాశక్తి-సంతనూతలపాడు రూరల్

వైద్యపరీక్షలు చేస్తున్న డాక్టర్ మానస

మండలంలోని ఎండ్లూరు యుపి స్కూల్‌లో ఆర్టీసీ మాజీ చైర్మన్ ఆరేటి కోటయ్య వర్ధంతి సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులు శనివారం ఉచిత కంటి వైద్యశిబిరం నిర్వహించారు. ఒంగోలులోని సర్వనేత్రాలయ రెటీనా హాస్పిటల్ వైద్యులు డాక్టర్ మానస పెనుమెచ్చ 150 మందికి కంటి వైద్యపరీక్షలు చేశారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు, కళ్లజోళ్లు అందజేశారు. కార్యక్రమంలో ఆరేటి కోటయ్య కుమారుడు సుందరరాజ్, కుటుంబసభ్యులు పాల్గొన్నారు.


చీమకుర్తిలో అభివృద్ధి పనులు ప్రారంభిస్తున్న జడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ

తాగునీటి సమస్య పరిష్కారానికి కృషి

జిల్లాపరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ

ప్రజాశక్తి-దరిశి

వేసవిలో తాగునీరు, విద్యుత్ సమస్యలు లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లాపరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ అన్నారు. శనివారం దరిశి మండల సర్వసభ్య సమావేశం ఎంపిపి గోళ్లపాటి సుధారాణి అధ్యక్షతన జరిగింది. ప్రోటోకాల్ తప్పని సరిగా పాటించాలని, కొంతమంది పాటించని అధికారులపై మూడు నెలలకు ఒకసారి జరిగే జిల్లాపరిషత్ సమావేశంలో కలెక్టర్ దృష్టికి తీసుకెళతామన్నారు. అంతకముందు సభలో సిడిపిఒ ప్రోటోకాల్ పాటించలేదని ఆమె మండిపడ్డారు. సభలో ఎంపిటిసిలు ఎంపిడిఒ కె కుసుమకుమారి మధ్య తీర్మానాలపై చర్చ జరిగింది. ఆర్ & బి, సంక్షేమశాఖ, ఆరోగ్యశాఖ అధికారులపై సభకు హాజరు కానందున వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో వైస్ ఎంపిపిలు సోము దుర్గారెడ్డి, కొరివి ముసలయ్య, రాష్ట్రకార్పోరేషన్ డైరెక్టర్లు డాక్టరు ఎస్ఎం బాషా, కుమ్మిత అంజిరెడ్డి, డిఇలు నిరిక్షన్‌రావు, అక్బర్‌బాష, ఎంఇఒ కాకర్ల రఘు రామయ్య, సిడిపిఒ భారతి పాల్గొన్నారు.

చీమకుర్తి: మండలంలో అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ పేర్కొన్నారు. శనివారం మండలంలోని పాటిమీదపాలెంలో జరిగిన గడప గడపకు కార్యక్రమంలో ఎమ్మెల్యే టిజెఆర్‌సుధాకరబాబు, మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాదరెడ్డిలతో కలిసి పాల్గొన్నారు. పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో జడ్‌పిటిసి వేమా శ్రీనివాసరావు, ఎంపిపి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

అధికారపార్టీలో అంతర్గత పోరు

అధికార పార్టీలో ఇప్పటివరకు నియోజకవర్గ స్థాయిలోనే గ్రూపుల పోరు సాగుతుండగా.. మాజీ మంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి విషయంలో రాష్ట్రస్థాయిలో కూడా అంతర్గత పోరు సాగుతోందని తేటతెల్లమైంది. ఉమ్మడి ప్రకాశం జిల్లా వైసిపిలో అగ్రనేతగా ఉంటున్న బాలినేని మీడియా సమావేశంలో కంటతడి పెట్టే పరిస్థితి వచ్చిందంటే అంతర్గత పోరు ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. మంత్రి పదవిని కోల్పోయినప్పటి నుంచి వరుసగా చోటుచేసుకుంటున్న ఘటనలు బాలినేనిని తీవ్ర మనస్తాపానికి గురిచేశాయి. సొంత పార్టీ నేతలే తనకు వ్యతిరేకంగా దుష్ప్రచారం చేస్తున్నారని బాలినేని ప్రకటించిన విషయం తెలిసిందే.. ఉమ్మడి ప్రకాశం బాధ్యతలను పూర్తిగా ఇస్తేనే పార్టీ కార్యకర్తలకు న్యాయం చేయగలనని బాలినేని భావిస్తున్నట్లు తెలుస్తోంది. అందుకనే మూడు జిల్లాల కోఆర్డినేటర్ పదవికి ఆయన రాజీనామా చేసినట్లు పార్టీ నేతలు చెబుతున్నారు.

గత వారం రోజులుగా ప్రకాశం, బాపట్ల జిల్లాల్లో కురుస్తున్న అకాల వర్షాల కారణంగా రైతాంగం తాము ఆరుగాలం పండించిన పంటను నష్టపోయారు. ప్రధానంగా మొక్కజొన్న, జొన్న, పసుపు, మిరప పంటలు దెబ్బతిన్నాయి. బాపట్ల జిల్లాలోని లంక గ్రామాల్లో పంటలు ఇంకా నీటిలో తేలుతున్నాయి. రైతులను ప్రభుత్వం ఆదుకోవాల్సి ఉంది.

ముందుచూపు లోపించిన కారణంగా ప్రకాశం జిల్లాలోని వెలిగొండ ప్రాజెక్టు సొరంగాల్లో వరద నీరు చేరింది. నల్లమల అటవీ ప్రాంతంలో కురిసిన భారీ వర్షాల కారణంగా వరదనీరంతా రెండు సొరగాల్లోకి చేరింది. దీంతో ప్రాజెక్టు పనులకు అంతరాయం ఏర్పడింది. హెడ్ రెగ్యులేటర్ ద్వారా వరద నీరు సొరంగాల్లోకి వచ్చిన కారణంగా మరోసారి ఇలా జరుగకుండా అక్కడ ఉన్న గేట్లు మూసి వేసి షట్టర్లు బిగించే చర్యలను అధికారులు చేపట్టారు.

పదోతరగతి పరీక్షా ఫలితాల్లో బాపట్ల జిల్లా రాష్ట్రంలో పదో స్థానానికి పరిమితం కాగా ప్రకాశం జిల్లా 12వ స్థానంలో నిలిచింది. ఆశించిన స్థాయిలో ఫలితాలు రాకపోవడంతో విద్యార్థులు, తల్లిదండ్రులు తీవ్ర నిరాశ చెందారు. పేపర్ల మూల్యాంకన విధుల్లో పాల్గొన్న ఉపాధ్యాయులకు పరీక్ష పేపర్లను క్షుణ్ణంగా పరిశీలించేందుకు అవసరమైన సమయాన్ని కేటాయించకపోవడంతో ప్రతిభ గల విద్యార్థులకు తీరని అన్యాయం జరిగిందని విద్యార్థులు తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు.

ప్రజాశక్తి, బాపట్ల జిల్లా

నగరంలో ప్రైవేటు పాఠశాలల హవా

- పదోతరగతిలో విద్యార్థులకు అత్యుత్తమ ఫలితాలు - విద్యార్థులను అభినందించిన యాజమాన్యాలు

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

ఒంగోలు నగరంలో ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు పదోతరగతి ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు సాధించారు. పలు పాఠశాలల్లో విద్యార్థులు 580కు పైగా మార్కులు సాధించి.. ఉపాధ్యాయుల అభినందనలు అందుకున్నారు. పలు పాఠశాలల్లో ఫలితాలను పరిశీలిస్తే..

'అపెక్స్' విద్యార్థుల విజయ దుంధుభి

ఒంగోలు సుజాతనగర్‌లో ఉన్న అపెక్స్ స్కూల్ విద్యార్థులు విజయదుంధుభి మోగించారు. విద్యార్థి కె. మణికంఠ 584 మార్కులు సాధించారు. 580కి పైగా నలుగురు, 570కి పైగా 12 మంది, 560కి పైన 20 మంది, 550కి పైన 36 మంది విద్యార్థులు మార్కులు సాధించినట్లు స్కూల్ కరస్పాండెంట్ కె.శివకోటిరెడ్డి, ఉపాధ్యాయులు తెలిపారు.

నిర్మల స్కూల్ విజయకేతనం..

పది ఫలితాలలో నిర్మల హైస్కూల్ విద్యార్థులు విజయకేతనం ఎగురవేశారు. సాయి ధమన్ 588 మార్కులు, నల్లూరి తేజస్వంత్ 585, ఆళ్ల సాయి దినేష్ 585 మార్కులు సాధించినట్లు డైరెక్టర్ నల్లూరి సురేంద్ర, ప్రిన్సిపల్స్ దొద్దాల శ్రీనివాస్, ఎస్ విక్టర్‌పాల్ తెలిపారు. 580కి పైన 8 మంది, 570కి పైన 17 మంది, 550కి పైన 36 మంది, 500 మార్కులు పైన 73 మంది ఉత్తీర్ణత సాధించినట్లు చెప్పారు.

'కేరళ' విద్యార్థుల విజయభేరి

పదో తరగతి పరీక్ష ఫలితాలలో కేరళ హైస్కూల్ విద్యార్థి ఐ హాసిని 589 మార్కులు, ఐ.లక్ష్మీచరణ్ 581 మార్కులు, ఆర్.హిమ శ్రీవాణి 575 మార్కులు సాధించినట్లు కరస్పాండెంట్ సిబి మైఖేత్ తెలిపారు. 550 మార్కులకు పైగా 10 మంది, 500కు పైగా 15 మంది సాధించినట్లు వెల్లడించారు.

'మాంటిస్సోరి' విద్యార్థుల సత్తా....

పది పరీక్ష ఫలితాలలో స్థానిక మాంటిస్సోరి స్కూల్ విద్యార్థులు అద్వితీయమైన ఫలితాలతో సత్తా చాటారని పాఠశాల చైర్మన్ ప్రకాష్‌బాబు తెలిపారు. ఎస్వి కృష్ణసాయి 588 మార్కులు, బి చందన 587, హన్సిక 584 మార్కులు సాధించినట్లు వెల్లడించారు. 100 శాతం ఉత్తీర్ణత సాధించడంతో పాటు 11 మంది విద్యార్థులు 570కి పైగా మార్కులు సాధించారని తెలిపారు. పరీక్షకు హాజరైన ప్రతి ఇద్దరు విద్యార్థుల్లో ఒకరికి 500కు పైగా మార్కులు వచ్చాయని పాఠశాల కరస్పాండెంట్ శబరినాథ్ తెలిపారు.

'శ్రీ గాయత్రి'లో మార్కుల ప్రభంజనం..

పదోతరగతి ఫలితాల్లో ఒంగోలు, సమతానగర్‌లో శ్రీ గాయత్రి గ్రామర్ స్కూల్ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించినట్లు కరస్పాండెంట్ రామలక్ష్మి తెలిపారు. విద్యార్థి ఎన్.అన్వేష్ అత్యధికంగా 582 మార్కులు తెచ్చుకున్నారని చెప్పారు. మొత్తం పరీక్షకు 28 మంది విద్యార్థులు హాజరుకాగా.. 8 మంది 550కి పైగా, 18 మంది 500కు పైగా మార్కులు సాధించినట్లు తెలిపారు.

ఆంధ్ర హైస్కూల్ విద్యార్థుల విజయకేతనం

పదో తరగతి పరీక్ష ఫలితాలలో స్థానిక ఆంధ్ర హైస్కూల్ విద్యార్థులు విజయ ఢంకా మోగించారు. 600 మార్కులకు గాను కె.హరిణి 584 మార్కులు, డి భాను ప్రకాష్ 578, ఎం.లోకేష్‌బాబు 576 మార్కులు సాధించినట్లు స్కూల్ కరస్పాండెంట్ బి శ్రీనివాసరావు, డైరెక్టర్ బి విజయలక్ష్మీ తెలిపారు. 550 మార్కులకు పైగా 12 మంది సాధించినట్లు పేర్కొన్నారు.

ఢిల్లీ హైస్కూల్ విద్యార్థుల ప్రతిభ..

పదోతరగతి పరీక్ష ఫలితాలలో స్థానిక ఢిల్లీ హైస్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. డి మణికంఠ అనే విద్యార్థికి 600మార్కులకు గాను 564మార్కులు, టి దిలీప్‌కు 534 మార్కులు, సిహెచ్ శ్రావణి అనే విద్యార్థినికి 515మార్కులు, వి నాగలక్ష్మీకి 502 మార్కులు వచ్చాయి. ఇంకా పలువురు విద్యార్థులకు మంచి ఫలితాలు వచ్చాయి. విజేతలైన విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ బెజవాడ శ్రీ పవన్ కుమార్, ప్రధానోపాధ్యాయులు దుర్గా దేవి అభినందించారు.

'సాయి' స్కూల్ విద్యార్థుల విజయకేతనం..

పది ఫలితాలలో స్థానిక సమతానగర్‌లోని సాయి పబ్లిక్ స్కూల్ విద్యార్థులు విజయకేతం ఎగురవేశారు. షేక్ యశస్విని 583 మార్కులు సాధించినట్లు తెలిపారు. 570 మార్కులకు పైగా ఐదుగురు, 550కి పైగా 15 మంది, 500 మార్కులకు పైగా 36 మంది సాధించినట్లు కరస్పాండెంట్ మల్లిఖార్జునరావు వెల్లడించారు.

'అపెక్స్' విద్యార్థులను అభినందిస్తున్న దృశ్యం

ఆంధ్ర హైస్కూల్ విద్యార్థులను అభినందిస్తున్న కరస్పాండెంట్

ఢిల్లీ పబ్లిక్ స్కూల్ విద్యార్థులను అభినందిస్తున్న దృశ్యం

విద్యార్థిని అభినందిస్తున్న 'శ్రీగాయత్రి' కరస్పాండెంట్ రామలక్ష్మి

విద్యార్థులను అభినందిస్తున్న నిర్మల స్కూల్ డైరెక్టర్, ప్రిన్సిపల్

విద్యార్థిని అభినందిస్తున్న కేరళ కరస్పాండెంట్ మైఖేత్

మాంటిస్సోరి విద్యార్థులను అభినందిస్తున్నదృశ్యం